## రాష్ట్రంలో రైతు సమస్యల పరిష్కారానికి పోరాటాలు

### తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి



సమావేశంలోపాల్గొన్న తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి ప్రతినిధులు బాలూయాదవ్, ప్రేమ్‌సాగర్‌యాదవ్, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

చిక్కడపల్లి, జూన్ 7 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో రైతు సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షుడు బాలూయాదవ్, గౌరవ అధ్యక్షుడు కొమ్ము ప్రేమ్‌సాగర్ యాదవ్, ప్రధాన సలహాదారు ఎస్.శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రసదస్సు జరిగింది. సభలో సమితి మహిళా అధ్యక్షురాలు మంజులారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణం అనుకూలించకపోవడంతో రైతాంగం వివిధ రకాల సమస్యలతో సతమతమవుతోందని, ఏ ప్రభుత్వం వచ్చినా కూడా వారి సమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోయాయే తప్ప పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు. ఎప్పుడు అకాల వర్షాలు పడిన సందర్భంలో ప్రభుత్వాలు సరైన సమయంలో వచ్చి వారిని ఆదుకున్న పాపానపోలేదని అన్నారు. రాష్ట్రంలో రైతాంగం అంతా ఒక్కటే, రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందన్నారు. సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే కార్యక్రమాన్ని చేపడుతామని, త్వరలోనే జిల్లా, మండల, గ్రామ కమిటీలను వేసి రైతుల సమస్యను పరిష్కరించడమే కాకుండా వారిని అక్కునచేర్చుకుంటామన్నారు.



# హైదరాబాద్ వార్త

# క్షయ వ్యాధి వలయంలో బాలలు

### నగరంలో అత్యధికంగా నమోదు

హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త : క్షయ వ్యాధి బాలలను కబళిస్తోంది. గతంలో పెద్దవాళ్లకే ఈ వ్యాధి వస్తుందని భావించారు. కాని నేడు బాల్యంలోనే అత్యధిక అత్యధికంగా కేసులు నమోదవడం భయాందోళనలకు గురిచేస్తోంది. కేవలం హైదరాబాద్‌లోనే అత్యధికంగా 15శాతం మంది చిన్నారులు క్షయవ్యాధితో బాధపడుతున్నట్లు అధ్యయనంలో వెల్లడైంది. రాష్ట్రంలో క్షయవ్యాధి(టీబీ) మహమ్మారి బాల్యాన్ని కబళిస్తోంది. ప్రభుత్వాలు పలు చర్యలు తీసుకుంటున్నా.. ఏళ్ళుగా పట్టిపీడిస్తున్న ఈ వ్యాధి సమూల నిర్మూలన సాధ్యం కావడంలేదు. పెద్దలు, పిల్లలు కలిపి ఏటా 60వేల మందికిపైగా టీబీ కోరల్లో చిక్కుకుంటున్నారు. 2022లో మొత్తం బాధితుల సంఖ్య 64వేలకు చేరింది. వీరిలో సుమారు 8 శాతం మంది 15ఏళ్ళలోపు వయసు. పిల్లలుండడం గమనార్హం. కాగా హైదరాబాద్ నగరంలో 15శాతానికిపైగా పిల్లలు క్షయ బారినపడుతున్నారు. ఈ వ్యాధి బారిన పడ్డ బాలలు 2017లో 10 శాతం నమోదవడగా, 2022 నాటికి అది 8శాతానికి తగ్గినా.. పూర్తి నివారణ ఇంకా సుదూ రంగానే ఉంది. పరిపూర్ణ చికిత్స పొందిన వారిలో దాదాపు 90శాతం మంది వ్యాధిని పూర్తిగా జయించారని గణాంకాలు చెబుతు న్నాయి. అవగాహన లేమి కారణంగా ఏటా పిల్లలు, పెద్దలు కలిపి 2వేల మందికిపైగా క్షయ కార ణంగా చనిపోతున్నారు. పెద్దలో సుమారు 3శాతం, పిల్లల్లో 1 శాతం మరణాలు సంభవిస్తు న్నాయి. క్షయ వ్యాధి నివారణ కోసం శిశువు పుట్టిన 24 గంటల్లోపు క్షయను నివారించే బీసీజీ టీకా ఇస్తారు, లేదా పుట్టిన రెండేళ్ళలోపు ఎప్పుడైనా ఇప్పించవచ్చు. పుట్టే శిశువుల్లో దాదాపు 99శాతం మందికి బీసీజీ ఇస్తున్నట్లు అధికారిక గణాంకాలుచెబుతుండగా..క్షయ బాధిత బాలలు ఇంకా 8శాతం ఉండడమేమిటన్నది ప్రశ్న. పిల్లలకు 10 నుంచి 12 ఏళ్ళు ఇచ్చేసరికి టీకా సమర్థత తగ్గడం దీనికి ఒక కారణమని నిపుణులు చెబుతున్నారు. వ్యాధి బారిన పడు తున్న పిల్లల్లో 70శాతం మంది 12 నుంచి 15 ఏళ్ల వయసు వారే. వ్యాధి సోకే పిల్లల్లో 3 నుంచి 5 శాతం మందికి మాత్రమే మందులు ఇవ్వగలుగుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులతో పాటు ఇళ్ళ వద్ద కాన్పు జరిగినా, శిశువులకు ఖచ్చితంగా బీసీజీ టీకా అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకో వాల్సిన అవసరముంది. కాగా క్షయ వ్యాధి ఇంట్లో పెదలకు సోకితే జుట్టు, గోళ్ల మినహా అన్ని అవయవాలకూ సోకే అవకాశాలున్నాయి. ఎక్కువగా ఊపిరితిత్తులు, ఎముకలు, పేగులు, మూత్రపిండలు, మెదడు, వెన్నెముకకు సోకుతుంది. ఇంట్లో పెద్దవారిలో ఎవరికైనా క్షయ సోకితే, ఆ ఇంట్లో ఆరేళ్లలోపు పిల్లలం దర్నీ పరీక్షిస్తారు. పెద్దల నుంచి వారికి సోకకుండా ఉండేందుకు ఇసోనియాజిడ్(ఐఎన్‌హెచ్) మాత్రలు ఇస్తారు. వాటిని ఆరు నెలల పాటు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం ఉందది. సుమారు 10 శాతం మంది పూర్తిస్థాయిలో మందులు వాడకపోవడంతో ప్రమాదకరంగా పరిణమిస్తాందని నిపుణులు చెబుతున్నారు. 2022లో చిన్నా రుల్లో అత్యధికంగా క్షయ కేసులు హైదరాబాద్‌లో మొత్తం కేసులు 11,979 నమోదు కాగా ఇందులో చిన్నారులు 1876, రంగారెడ్డి జిల్లాల్లో మొత్తం కేసులు 4430లో 461, మేడ్చల్ మల్కాజిగిరిలో 4988లో 402 పిల్లలకు సోకింది.

# పబ్బుల్లో లేదు భద్రతకు భరోసా

### నిబంధనలకు విరుద్ధంగా ఇంటీరియల్ అనుకోని ప్రమాదం జరిగితే అంతే



**భద్రతా నిబంధనలు పాటించాలి..** పబ్బుల్లో జరిగే వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా భద్రతా చర్యలు పాటించాలని ముఖ్యంగా ఫైర్ సేఫ్టీ పద్దలతులు పాటించాలని అగ్నిమాపక శాఖ అధికారులు తెలుపుతున్నారు. ఫైర్ సేఫ్టీ నిబంధనల ప్రకారం ఏబిల్డింగ్ అయితే పబ్బులు నిర్వహిస్తున్నారో ఆభవనానికి కచ్చింతంగా ఫైర్ అనుమతులు ఉండాలి. వందలాది మంది వచ్చే ప్రాంతం కావడంతో నిర్వాకులు రెండు పెద్దపెద్ద సేఫ్టీస్టింగ్ నిషర్స్, ఫైర్ అలారమ్స్,ప్రమాదం జరిగిన వెంటనే తెరుచుకుని మంటలను ఆర్పే స్పంక్లర్స్‌ను అమర్చుకోవాలి. పెద్దపెద్ద ఈవెంట్లు జరిగేటప్పుడు నిర్వాహకులు ఎక్కువ మంది సహాయకులను నియమించుకోవాలి. వేడుకలు జరుగుతున్న ప్రాంతాల్లో వీరు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి.ఇలా జరిగి నప్పడే ప్రమాదాల బారి నుండి తప్పించుకోవడానికి అవకాశం ఉంటుంది.

హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త: పబ్‌ల్లో పార్టీకి వచ్చిన మద్యం ప్రియులు సమయాన్ని మరిచిపోయినట్టు నృత్యం చేస్తుంటారు. అలాంటి సమయాల్లో వేల వాట్ల సంగీతం బయటి వారికి వినిపించడకుండా ఉండేలా పబ్ నిర్వాహకులు సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. లోపలి సంగీతం బయటకు వినిపించదుండా ఉండేందుకు శాశ్వత నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటుంది. కానీ దీని వల్ల ఖర్చుతో పాటు ఇంటీరియర్ డిజైన్‌ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని భావించిన నిర్వాహకులు తాత్కాలిక ప్రతిపాదికన సౌండ్‌ప్రూఫ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. కార్డ్, బోర్డ్, రెక్సిన్, స్పాంజ్‌లతో సౌండ్ ప్రూఫ్ ఏర్పాటు చేస్తున్నారు. అనుకోకుండా షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు నిప్పులు వీటికి అంటుకోవడం వల్ల మంటలు వేగంగా విస్తరించే అవకాశాలు ఉన్నాయి. పబ్‌కల్చర్‌కు కేరాఫ్‌గా మారిన హైదరాబాద్ లోని కొన్ని పబ్‌ల్లో ఇదే పరిస్థితి. పబ్‌ల్లో ప్రాణరక్షణ ఉందా.. అనుకోని ప్రమాదం జరిగితే బయట పడగలమా.. వేడుకల వేళ మద్యం మత్తులో ఉండే వారిని నిర్వాహకులు ఏలా బయటకు పంపగలరు..? అంటే లేదన్నదే అధిక మందిలో వినిపిస్తున్న సమాధానం. గుడ్డిగా అనుమతులివ్వడం ఆతర్వత కనీస పర్యవేక్షణ లేకపోవడం ఏదైనా ప్రమాదం జరిగినప్పుడే హడావిడి చేయడం అధికారుల వంతుగా మారింది. పర్యవేక్షించాల్సిన అగ్నిమాపక శాఖ అనుమతిలిచ్చేది మాత్రమే తమ బాధ్యత అన్నట్లు వ్యవహరిస్తుంది. దీంతో పబ్‌లు ప్రమాదాలకు నిలయాలుగా మారే అవకాశం ఉంది.

పబ్‌ల్లో వేడుకలను సెలబ్రేట్ సేసుకోవడానికి వేల మంది యువతీ యువకులు, పబ్‌లకు వస్తుంటారు. నిర్వాహకులు కష్టమర్లను చిన్న ద్వారం గుండా లోపలికి పంపిస్తారు. లోపల అంతా ఒక గుహలా ఉంటుంది. లోపల రంగురంగు దీపాల వెలుతురు తప్ప ఇంకేమీ కనింపిచదు. వేలమంది ఒక్క దగ్గర చేరి వేడుకలు జరుపుకుంటున్నప్పుడు అనుకోని విపత్తు సంభవించినా ఊహించని ప్రమాదం జగినా వేలమంది తమను తాముకాపాడుకోవడానికి ఎలాకాపాడుకోవాలో అర్థంకాక.. బయటకు వెళ్లడానికి దారి కనిపించక గందరగోళ పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగే ప్రమాదం ఉంది. గతంలో ముంబైలో జరిగినప్పుడు ఇదే పరిస్థితి నెలకొంది. బహుళ అంతస్తులు నిర్మిస్తున్న యజమానులు ఎలాంటి భద్రత నిబంధనలు పాటించకుండానే పబ్బులు, హోటళ్లు, ఆసుపత్రులు, బార్అండ్ రెస్టారెంట్లు ఉండగా.. వాటిలో సుమారు 130 వరకు పబ్‌లుగా మార్చేశారు. హైదరాబాద్ నగరంలో జూబ్లిహిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, పంజాగుట్ట, హిమాయత్‌నగర్‌లాంటి ప్రాంతాల్లో పబ్బులు ఎక్కువగా ఉన్నాయి. వీటిని నిర్వాహకులు బహుళ అంతస్తుల్లోని పై అంతస్తుల్లో నిర్వహిస్తుంటారు. వీటిలో 80శాతం పైగా భవనాలకు ఎలాంటి ఫైర్ అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారు. ఏదైనా అనుకోని సంఘనట జరిగినప్పుడు మాత్రమే అధికారులు హడావిడి చేసే అధికారులు మిగిలిన సమయాల్లో వాటిని పట్టించుకోవడం లేదు.

## జూపార్కులోని జంతువులు, పక్షుల ఎన్‌క్లోజర్ల వద్ద ప్రత్యేకమైన ఏర్పాట్లు



చార్మినార్, జూన్ 7 ప్రభాతవార్త : వేసవి కాలం సందర్భంగా బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులోని జంతువులను ఎండ వేడిమి నుంచి కాపాడటానికి జూ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది ఎండలు తీవ్రంగా ఉన్నందున జంతువుల సంరక్షణ కోసం అధికారులు అనేక చర్యలు చేపట్టారు. జూపార్కులో ఉన్న జంతువుల సంరక్షణ కోసం ఎండ తగల కుండ ఉండేలా ఎన్‌క్లోజర్లు వద్ద 80 కూలర్లు, ఎయిర్ ఫ్యాన్లు ఏర్పాట్లు చేశారు. ప్రతీ రోజు మూడు సార్లు జంతువులకు చల్లని నీరును పైపులతో సిబ్బంది చల్లుతున్నారు. ఎన్‌క్లోజర్లు వద్ద వందల రెయిన్ గన్స్, పక్షులు ఎన్‌క్లోజర్లు వద్ద రెండు 1000 ఫగ్గర్స్, జంతువులు, పక్షుల ఎన్‌క్లోజర్ల షెల్టర్లు వద్ద తుంగ గడ్డి కప్పారు. అదేవిధంగా వేసవి కాలం సందర్భంగా జూపార్కులోని పక్షులు, చిలుకలు, కోతులకు పలు రకాల పండ్లు తినిపిస్తున్నారు. జూపార్కు సిబ్బంది మూడు సార్లు చల్లని నీరు పక్షులపై చల్లు తుతున్నారు. వేసవి కాలంలో జూపార్కులోని సింహాలు, పులులుతో పాటు ఇతర జంతువులకు, అదే విధంగా వివిధ రకాల పక్షులు, చిలుకలు ఇతర పక్షులకు సైతం గూక్లోన్ –డి, విటా మిన్ సి, ఎల క్ట్రోకల్ ఫౌడర్, బి.కాంప్లెక్స్ ట్యాబ్‌లెట్లను నీటిలో కలిపి అందిస్తున్నారు. కాగా 380 ఎకరాల స్థలం విస్తీర్ణంలో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులో 150 ఎన్‌క్లోజర్లు ఉన్నాయి. జూపార్కులోని ఎన్‌క్లోజర్లలో వివిధ రకాల దాదాపు రెండు వేల జంతువులు, పక్షులు ఉన్నాయి. నెహ్రూ జూలాజికల్ పార్కులో 1974 సంవత్సరంలో దేశంలోనే మొదటి సారిగా సఫారి పార్కును ఏర్పాటు చేశారు. ప్రతీ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు జూపార్కు చిన్న పిల్లలు, పెద్దలతో కళకళ లాడుతూ ఉంటుంది. జూపార్కులోని జంతువులు, పక్షులను చూసి ఎంతో అనుభూతికి లోనవుతుంటారు. ప్రతీ రోజు దాదాపు పది వేల మంది పర్యాటకులు జూపార్కును తిలకిస్తున్నారు.

## 9న ఉస్మానియా తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల కాంట్రాక్టు అధ్యాపకుల మహాసదస్సు



ఒయు ఆర్ట్స్‌కాలేజ్ ముందు మాట్లాడుతున్న అధ్యాపకులు

తార్నాక, జూన్ 7 ప్రభాతవార్త: తమను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ నెల 9న ఉస్మానియా తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల కాంట్రాక్టు అధ్యాపకుల మహాసదస్సు నిర్వహించనున్నట్లు తెలంగాణ స్టేట్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ కాంట్రాక్ట్.. జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డా.ఎ.పరుశురాం, డా..ధర్మతేజ, డా..వేల్పుల కుమార్, వెంకటేష్‌లు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం ఒ.యూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 9న చలో ఉస్మానియా పేరుతో ఆర్ట్స్ కళాశాలలో కాంట్రాక్ట్ ప్రొఫెసర్ల రాష్ట్ర మహాసభ సదస్సును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ప్రొ.హరగోపాల్, ప్రొ.పాపిరెడ్డి, ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ, సంపాదకులు కె.శ్రీనివాస్, మాజీ వైస్ చాన్స్‌లర్లు ఎస్.రామచంద్రం, సత్యనారాయణతో పాటు 12 యూని వర్సిటీల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పెద్ద సంఖ్యలో హాజరౌతున్నట్లు చెప్పారు.

## ఏటియంలో మరిచి పోయిన డబ్బును అందజేసిన వ్యక్తికి నగదు సహాయం

యూసుఫ్‌గూడ, జూన్ 7, ప్రభాతవార్త : మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిదిలో ఏటియంలో డబ్బులు జమచేసి మిగిలిన డబ్బుల బ్యాగ్‌ను అక్కడే మరిచిపోతే ఆమొత్తాన్ని ఓ వ్యక్తి పోలీసులకు అందజేశాడు. వివరాలలోకి వెళితే మంగళవారం రాత్రి 10గంటల 30 నిమిషాలకు సతీష్ వైన్స్ యజమాని వారి క్యాషియర్‌కి రూ.3లక్షలు బ్యాంకులో డిపాజిట్ చేయమని ఇచ్చారు. క్యాషియయర్ సమీపంలోని ఏటియం వద్దకు వెళ్ళి రూ.25వేలు డిపాజిట్ చేసి ఏటియమ్ సెంటర్‌నుంచి వెళ్ళిపోయాడు. మిగిలిన రూ.2లక్షల 75వేలు ఉన్న బ్యాగ్‌ను అక్కడే మరిచిపోయి వెళ్ళిపోయాడు. ఒక గంట తర్వాత అతను బ్యాగ్ గురించి తెలుసుకుని దానిని వెతకడానికి ఏటియంకు వెళ్ళగా అక్కడబ్యాగ్ కనిపించలేదు. వెంటనే మధునానగర్ పిఎస్‌కు వెళ్ళి ఫిర్యాదు చేశాడు. పోలీస సిబ్బంది ఏఎస్సై అష్రఫ్, పిసి పరమేష్ సంఘటన స్థలానికి వెళ్ళి బ్యాగ్‌పై ఆరాతీశారు. ఇంతలో కార్మిక నగర్ కు చెందిన ఓ వ్యక్తి పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఆమెత్తాన్ని ఎస్సై విజయ్‌కుమార్‌కు అందజేశారు. వెంటనే పోలీసులు సంబందిత బాధితుడికి నగదును అందజేశారు. దీనితో పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్ఓ శ్రీనువాస్, మానవత్వం చాటుకుంటు నగదు అందజేసిన అష్రఫ్ ను అభినందించారు.

## గాలి వచ్చిందంటే కరెంట్ గోవిందా

### కొమ్మలతో అల్లుకు పోయిన విద్యుత్ తీగలు

### చెట్లు తడిస్తే విద్యుత్ ప్రసరణ జరుగుతుందంటూ స్థానికుల ఆందోళణ



చెట్ల కొమ్మలతో అల్లుకు పోయిన కరెంట్ తీగలు

బేగంపేట జూన్ 7, ప్రభాతవార్త : అక్కడ అంతా నివసించేది ప్రజల బధ్రతను కాపాడే పోలీసులు. చిన్న గాలి వచ్చిందంటే వారు నివాసం ఉండే క్వార్టర్స్ లో కరెంటు పోతుంది. దీంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు అల్లుకు పోవడంతో గాలి వచ్చిందంటే చాలు ఇక ఆ ప్రాంతంలో కరెంట్ పోతుంది. దీంతో వారు చీకట్లోనే మగ్గిపోవాల్సిన పరిస్థితి. లేకుంటే ప్రత్యామ్నాయంగా కొవ్వొత్తులు, లేదా ఛార్జింగ్ లైట్లతోనే గడపాల్సిన పరిస్థితి. ఇది నగరం నడి బొడ్డున కంటోన్మెంట్ నియోజక వర్గం పరిధిలోని రసూల్‌పురా పోలీస్ క్వార్టర్స్‌లోని దుస్థితి. ఇక్కడ నివసించే పోలీసులు తమ విధులు నిర్వహించుకుని ఇంటికి చేరుకునే సమయంలో గాలి వచ్చినా, వర్షం కురిసినా ఇక ఆ రోజు వారికి జాగారం తప్పని సరి. ఈ విషయాన్ని పలువురు మహిళలు సంబంధిత శాఖ అధికా రులకు ఫిర్యాదు చేసి నప్పటికీ ఇదిగో అదిగో అంటూ కాలక్షేపం చేస్తున్నారే తప్ప పట్టించుకోవడం లేదని పలువురు మహిళలు ఆరోపిస్తున్నారు. పెద్ద గాలి వీచిన సమయంలో విద్యుత్ వైర్లు ఒకదానితో మరొకటి రాసుకుని మం టలు కూడా వస్తున్నాయని వారు తెలియజేసారు. ఇప్పటికైనా కంటోన్మెంట్ శాఖ ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి పోలీస్ క్వార్టర్స్‌లో విద్యుత్ తీగలతో అల్లుకు పోయిన చెట్ల కొమ్మలను కొట్టి విద్యుత్ తీగలు ఉయ్యాల ఊగకుండా సరైన జాగ్రత్తలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

## క్లీన్ మూసీ ఉద్యమాన్ని విజయవంతం చేయాలి

### ప్రొఫెసర్ వెంకటదాస్



జెబిఎస్ వద్ద మూసి నది క్లీన్ మూసి ఉద్యమం 2023 గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎస్ఇ.జె.ప్రతినిధులు, చైర్మన్ వెంకటదాస్, అధ్యక్షులు పిట్ల నాగేశ్ తదితరులు

కంటోన్మెంట్, జూన్ 7 ప్రభాతవార్త: మూసి నది పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, అందులో పండించే కూరగాయల వంటి పంటల వల్ల విష తుల్యం దారిపడుతున్నారని, మూసి నది కాలుష్య ప్రక్షాళన కోసం చేపట్టే ఉద్యమ పాదయాత్రను విజయవంతం చేసేందుకు ప్రజా సంఘాలు ఏకం కావాలని సొసైటీ ఫర్ ఎర్త్ జస్టిస్ చైర్మన్, ప్రొఫెసర్ వెంకటదాస్, అధ్యక్షులు పిట్ల నాగేశ్, హై కోర్టు న్యాయవాధి నాగుల శ్రీనివాస్ యాదవ్‌లు పిలుపు నిచ్చారు. బుధవారం సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద మూసి నది కాలుష్యం, ప్రక్షాళన, నివారణ మహాపాదయాత్ర గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. మూసి నది వ్యర్థ జలాలను ఉపయోగించి పచ్చని ఆకుకూరలు, కూరగాయలు పండిస్తూ వాటిని మార్కెట్‌లోకి తీసుకు రావడంతో ప్రజలు వాటిని వినియోగించుకొని రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా మూసి నదిలో బర్లు, గేదెలు మూసి నదిలోని గడ్డిని ఆకులను తినడం వల్ల వాటి పాలతో కూడా ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. మూసి నది పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారికి విషవాయువు గాలి వ్యాపించడంతో రోగాల బారిన పడుతున్నారన్నారు. అదేవిధంగా 111 జీవోను ఉపసంహారించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మహా పాదయాత్రను విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజా సంఘాలు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రాజారావు, సొసైటీ ఫర్ ఎర్త్ జస్టిస్ ప్రతినిధులు పి.పద్మారావు, సత్యనారాయణ, అడ్వకేట్ సుదర్శన్, వెంకటేశ్, ఇందిరపల్లి, బండి కిరణ్, గోపి బోయ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కల్యాణం

### అంగ రంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

### వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం

### నిర్వహించిన మంత్రి తలసాని



భక్తుల క్యూలైన్ ను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని

బేగంపేట జూన్ 7,ప్రభాతవార్త : బల్కంపేట ఎల్లమ్మ అమ్మ వారి కళ్యాణ మహోత్సవాన్ని ఈ నెల 20వ తేదీన అంగ రంగ వైభవంగా నిర్వహించేలా భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం వద్ద ఈ నెల 20వ తేదీన జరిగే బల్కంపేట ఎల్లమ్మ అమ్మ వారి కళ్మాణం ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ముందుగా ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన భక్తుల క్యూలైన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆలయంలో రుద్రాక్ష మండపం నిర్మాణ పనులను ప్రారంభించారు. తదనంతరం అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం ఏర్పాడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం అమ్మ వారి కళ్యాణానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తూ వస్తుందని వివరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే లక్షలాది మంది భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్ని కోట్లు ఖర్చు అయినా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. 20వ తేదీన జరిగే అమ్మ వారి కల్యాణానికి 21వ తేదీన నిర్వహించే రథోత్సవానికి వచ్చే లక్షలాది మంది భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పటిష్టమైన బారికేడ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అదే విధంగా ఆలయ పరిసరాలలో రోడ్ల అభివృద్ధి పనులు కూడా చేపట్టినట్లు తెలిపారు. ఆలయ పరిసరాల్లో లీకేజీలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. దర్శనం కోసం క్యూలైన్లలో ఉండే భక్తులకు తాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అమ్మ వారి కళ్యాణాన్ని వివిధ ప్రాంతాలలోని భక్తులు కూడా వీక్షించే విధంగా ప్రత్యక్ష ప్రసారంకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆలయ పరిసరాలలో అమ్మ వారి కళ్యాణాన్ని వీక్షించే విధంగా 5 ఎల్ ఈ డీ స్క్రీన్‌లను ఏర్పాటు చేస్తామని అన్నారు. గతంలో అమ్మ వారి కళ్యాణాన్ని ఆలయం లోపల నిర్వహించే వారని, తెలంగాణా రాష్ట్రం వచ్చిన తరువాత ఆలయం ముందు అతిపెద్ద రేకుల షెడ్డును నిర్మించి లక్షలాది మంది భక్తుల సమక్షంలో ఆరు బయట అమ్మవారి కళ్యాణాన్ని నిర్వహిస్తూ వస్తున్న విషయాన్ని గుర్తు చేసారు. ఇప్పటికే ఆలయం వద్ద వివిధ అభివృద్ధి పనులు చేపట్టి ఒక గొప్ప పుణ్య క్షేత్రంగా తీర్చిదిద్దినట్లు వివరించారు. ఆలయం ముందు ఎన్నో సంవత్సరాల నుండి కొబ్బరి కాయలు పూజాసామాగ్రి, పూలు విక్ర యాలు చేసుకునే చిరు వ్యాపారాలు నిర్వహించుకుం టున్న వారికోసం దాతల సహకారంతో 34 షాపులను నిర్మించి ఎలాంటి అద్దెలేకుండా కేటాయించినట్లు చెప్పా రు. గత సంవత్సరం ఆలయం పక్కన గల రోడ్డులో భారీ రేకుల షెడ్డును నిర్మించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీసీపీ జోయల్ డేవిస్ ,కార్పోరేటర్లు కొలను లక్ష్మీ, సరళ, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఆర్డీవో వసంత, ట్రాఫిక్ డీసీపీ హెగ్డే, ఏసీపీ పీజీ రెడ్డి, దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్ రామకృష్ణ, ఎస్ ఈ మల్లికార్జున రెడ్డి, హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్, జోనల్ కమీషనర్ రవికిరణ్, డిసీ మోహన్ రెడ్డి, ఇందిర, ఆలయ ఈ ఓ ఎస్.అన్నపూర్ణ, వాటర్‌వర్క్స్ డైరక్టర్ కృష్ణ, డీఈ సుధీర్, ఏడీఈ కిషోర్, అగ్నిమాపక శాఖ రీజినల్ ఆఫీసర్ హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## సజ్జ కూలిన ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలు

### దాగుడుమూతలు ఆడుతుండగా అపశృతి

### ముగ్గురు బాలురకు గాయాలు

### ఒక బాలుడు పరిస్థితి విషమం



గాయాల పాలైన చిన్నారులు

సైదాబాద్, జూన్ 7 ప్రభాతవార్త : సజ్జ కూలిన సంఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. సరదా కోసం దాగుడుమూతలు ఆడుతున్న ముగ్గురు చిన్నారులు ఓ పాత ఇంట్లోనే సజ్జ పైకి ఎక్కి దాక్కున్నారు. పాత భవనం కావడంతో సజ్జ కూలిపోయింది. ఈ ప్రమాదంలో 8వ తరగతి చదువుతున్న నల్లి రాజు (15), మధు, ఇషాన్‌రెడ్డిలకు గాయాలు అయ్యాయి. నల్లి రాజు పొట్టపై తీవ్ర గాయం కావడంతో పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన చంపాపేట డివిజన్ రెడ్డికాలనీలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. సాయంత్రం పూట రాజు, మధు, ఇషాన్‌రెడ్డిలు దాగుడు మూత ఆట ఆడుతున్న క్రమంలో రమణారెడ్డి అనే అతని నివాసంలోకి వెళ్లి ఇంట్లోని సజ్జపై దాక్కున్నారు. పాత నిర్మాణం కావడంతో గదిలోని సజ్జ అమాంతం కూలిపోయింది. సజ్జ కూలి చిన్నారులు గాయాలపాలై కేకలు పెట్టారు. అది గమనించిన స్థానికులు వెంటనే డిఆర్‌ఎఫ్ బృందానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న డిఆర్‌ఎఫ్ టీం వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని చిన్నారులపై పడ్డ సజ్జ గోడను తొలగించారు. అక్కడే ఉన్న ఒక జెసిబిని తీసుకు వచ్చి గోడను తొలగించి చిన్నారులను ప్రాణాపాయం నుంచి రక్షించగలిగారు. ఈ ప్రమాదంలో నల్లి రాజు పొట్టపై తీవ్ర గాయం కాగా అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు హైదరాబాద్ అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మధు, ఇషాన్‌రెడ్డి లకు కూడా గాయాలు అయ్యాయని ముగ్గురిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. స్థానికంగా టిఆర్‌ఎస్ వాహనం, జెసిబి సంఘటన జరిగిన చోటనే ఉండటంతో వారి సహాయంతో రెస్క్యూ టీం చిన్నారులను శ్రమించి కాపాడగలిగారు.

# నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర ఎంతో కీలకమైంది

**మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**



ఎస్సార్ నగర్ పీఎస్‌లో సీసీ కెమెరాల ఆపరేటింగ్ ను ప్రారంభిస్తున్న మంత్రి

బేగంపేట జూన్ 7.ప్రభాతవార్త : నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమైందని,సనత్ నగర్ నియోజకవర్గం పరిధిలోని కాలనీలు,బస్తీల్లో నూరు శాతం సీసీ కెమెరాల ఏర్పాటు చేయడమే తమ లక్ష్యం అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.బుధవారం అమీర్ పేట డివిజన్ ప్రశాంత్ కాలనీలో నియోజకవర్గ అభివృద్ధి నిధులు 2.30లక్షలు,కాలనీ ప్రజల భాగస్వామ్యం 2.30లక్షలు మొత్తం 4.60వేలరూపాయల ఎస్సార్టీకాలనీలో హాస్టల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 6.80లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఆపరేటింగ్ ను ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ లో మంత్రి తలసాని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి బధ్రతల పరిరక్షణలో తెలంగాణా పోలీసు శాఖ అగ్ర స్థానంలో ఉందన్నారు.నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం నియోజకవర్గం అభివృద్ధి నిధుల నుండి గత సంవత్సరం 2 కోట్ల రూపాయలను మజూరు చేసినట్లు పేర్కొన్నారు.ఈ సంవత్సరం కూడా1.20 కోట్ల రూపాయలను కేటాయించనున్నట్లు వివరించారు.ఇంకా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాల్సిన కాలనీలు, బస్తీల ప్రజలు 50శాతం నిధులు భరించేందుకు ముందుకు వస్తే మిగిలిన 50శాతం నిధులను తన నియోజకవర్గం నిధుల నుంచి ఇవ్వడానికి సిద్దంగా ఉన్నట్లు చెప్పారు.ప్రజల భద్రత,శాంతి బధ్రతల పరిరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసు శాఖ పటిష్టానికి పెద్ద ఎత్తున నిధులును కేటాయించారని తెలిపారు.పోలీసు సిబ్బందికి వివిధ రకాల వాహనాలు,అత్యాధునిక పరికరాల కోనుగోలు కోసం ప్రభుత్వం 500 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో డీసీపీ జోయల్ డేవిస్,ఏసీపీ మోహన్ కుమార్, మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి,సీఐ సైదులు,ప్రశాంత్ కాలనీ అద్యక్షులు శ్రీకాంత్, ఎస్సార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, శివరాజ్, రాజారాం.వివేక్, నరేందర్‌రెడ్డి, సునీల్ పసారి, ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎర్రగడ్డలో ఓబిసి మోర్చ అసెంబ్లీ కన్వీనర్ రాజేష్ తండ్రి మరణించడంతో పరామర్శిస్తున్న హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

## బిజెపి ఓబిసి మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఈ.రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన హార్యానా గవర్నర్ దత్తాత్రేయ

యూసుఫ్‌గూడ, జూన్ 7, ప్రభాతవార్త : ఎర్రగడ్డలో బిజెపి ఓబిసి మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఈ.రాజేష్ తండ్రి ఆనారోగ్యంతో మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులను బుధవారం హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పరామర్శించారు. తనకు రాజేష్ కుటుంబంతో మంచి పరిచయాలు ఉన్నాయని ఇంటికి పెద్ద చనిపోవడం బాధాకరమన్నారు. ఈకార్యక్రమంలో లంకల దీపక్‌రెడ్డి, అట్లూరి రామకృష్ణ, కుంబాల గంగరాజు, ప్రేమ్ కుమార్, గణేష్, సునీత, ఇందిరా, సత్యనారాయణ, రాజుసింగ్, శ్రీనువాసుచారి, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లర్ నెంబర్ 1231 ప్లాజా జంక్షన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి



బేగంపేట జూన్ 7,ప్రభాతవార్త : ఎవరో తెలియదు కానీ సుమారు 85 సంవత్సరాల వయస్సు కలిగిన పురుషుడు ప్లాజా జంక్షన్ పిల్లర్ నెంబరు 1231 వద్ద అపస్మారక స్థితిలో ఉండి మృతి చెందిన సంఘటన బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.విధుల లో ఉన్న పీసీ ఎన్.రామకృష్ణ,హోంగార్డు రవికిరణ్ తో కల్సి బీసీ 4లో పరేడ్ గ్రౌండ్ వైపు పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్నాడు.ఈ సమయంలో సుమారు 85సంవత్సరాల వయస్సు కలిగిన పురుషుని మృతదేహం ప్లాజా జంక్షన్ లోని పిల్లర్ నెంబర్ 1231 వద్ద పడి ఉండటాన్ని గమనించారు.వెంటనే 108సహాయంతో అతన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అతన్ని పరిక్షించిన వైద్యులు అతను మృతి చెందినట్లు ప్రకటించారు.కానిస్టేబుల్ రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.శ్రీనివాసులు తెలిపారు.మృతుడి వంటిపైన ప్రింటెడ్ కాఫీ కలర్ షర్ట్,నలుపు రంగు ప్యాంటు ఉందన్నారు. ఇతన్ని గుర్తించిన వారు బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్సై శ్రీనివాసులు తెలియజేసారు.

## ఒడిశా రైలు ప్రమాద మృతుల కుటుంబాలను కేంద్రం ఆదుకోవాలి

**బిషప్ డాక్టర్ విల్సన్ సింగం**



ఉప్పల్ చౌరస్తా వద్ద రైలు ప్రమాద మృతులకు కొవ్వోత్తులతో నివాళులర్పిస్తున్న బిషప్ విల్సన్ సింగం

తార్నాక, జూన్ 7 ప్రభాతవార్త: ఒడిశా రైలు ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలుగాలని కోరుతూ ఉప్పల్ చౌరస్తాలో తెలంగాణ ఇండిపెండెంట్ చర్చెస్ యూనియన్ ఆఫ్ ఇండియా చీఫ్ బిషప్ విల్సన్ సింగం ఆధ్వర్యంలో క్రైస్తవ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేసి క్యాండిల్ ర్యాలి నిర్వహించి మృతులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిషప్ సింగం మాట్లాడుతూ రైలు ప్రమాద మృతుల కుటుంబాలను కేంద్రం ఆదుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో డా.సుధాకర్, పాస్టర్ క్రిస్ శ్రీకాంత్, ఇల్లూరి ప్రసాద్, బెజవాద రవికుమార్, జెరులసేం మత్తయ్య, పాస్టర్లు కిషన్ రాజ్, జయప్రకాష్, క్రిస్టికుమార్, అమృత్‌రాజ్, సోల్మన్ శ్రీనివాస్, బిషప్ భాస్కర్, బత్తిన రాంబాబు శర్మ, వినోద్, రాజు, నరేష్, రత్నం, తోషిక్, సోలమన్ పలువురు పాల్గొన్నారు.

## దాతల సహాయంతో ఆలయాల అభివృద్ధి

కీసర,జూన్ 7,ప్రభాతవార్త : దాతల సహాయంతో ఆలయాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని దమ్మాయిగూడ మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్ అన్నారు.బుధవారం వార్డు పరిధిలోని పోచమ్మ గుడి వద్ద కాలనీ దాతల సహకారంతో రేకుల షెడ్డుకు శంకుస్థాపన చేశారు.

# స్వయం ఉపాధితోనే ప్రతి మహిళా ఆర్థిక ఉన్నతిని సాధించాలి

**రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్**



కుట్టుమిషన్‌లను పంపిణీ చేస్తున్న డాక్టర్ కె.లక్ష్మణ్

చిక్కడపల్లి, జూన్ 7 ప్రభాతవార్త: స్వయం ఉపాధితోనే ప్రతి మహిళా ఆర్థిక ఉన్నతిని సాధించాలని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. బుధవారం చిక్కడపల్లిశ్రీ త్యాగరాయ గానసభలో లయన్స్‌క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ప్యారడైజ్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్‌లను పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో గాంధీనగర్, కవాడీగూడ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, రచనశ్రీ, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్ తదితరులు పాల్గొన్నారు. కుట్టుమిషన్లను పంపిణీ చేసిన అనంతరం డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో నిత్యం అగ్రగామిగా ప్రజలకు వివిధ రకాల సేవలనుఅందిస్తున్న లయన్స్‌క్లబ్స్ నిర్వాహకులను అభినందించారు. స్వయం ఉపాధి శిక్షణల ద్వారా ప్రతి మహిళ నైపుణ్యాన్ని సంపాధించి, స్వయం ఉపాధి ద్వారా తన కుటుంబానికి ఆర్థిక బలాన్ని చేకూర్చాలన్నారు. కార్యక్రమంలో బిజెపి ముషీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ రమేష్‌రామ్, గాంధీనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, నేతలు వెంకటేష్, పరిమళ్‌కుమార్, మహిళానేతలు తులసీన, సంద్యారాణి, స్వప్న, పూర్ణ, కార్యక్రమం నిర్వాహకులు లయన్స్‌క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ప్యారడైజ్ అధ్యక్షుడు జయంత్ సింఘ్, కార్యదర్శి వి.మధు, కోశాధికారి ఎంఎస్.ప్రకాశ్, ప్రాజెక్ట్ చైర్మన్ గణేష్ పద్మశాలి తదితరులు పాల్గొన్నారు.

## రూ. 65 లక్షలతో సిసి రోడ్డుల నిర్మాణం



సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త: నల్లగుంట డివిజన్‌లో రూ.65 లక్షల ఖర్చుతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులను బుధవారం స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ అమృత కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డివిజన్‌లోని కళావతి గల్లీ, ఇందిరానగర్, మదర్‌డెయిరీ, పార్క్‌లైన్‌లో రూ. 65 లక్షలతో సిసి రోడ్లు నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. కెటిఆర్ సహకారంతో అంబర్‌పేట నియోజకవర్గం అభివృద్ధికి చిరునామాగా మారిందని, నియోజకవర్గంలో పనులు వెనువెంటనే పూర్తవుతున్నాయని, ఇందుకు తగ్గట్టుగా నిధులను విడుదల అవుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు, అధికారులు, బస్తీవాసులు పాల్గొన్నారు.

# కాలనీలో ఎమ్మెల్యే పర్యటన

ఖైరతాబాద్, జూన్ 7 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఖైరతాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు దానం నాగేందర్ బస్తీల, కాలనీలలో సుడిగాలి పర్యటన చేశారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన స్వయంగా పరిశీలిం చారు. వచ్చేది వర్షాకాలం కనుక ముంపునకు గురవ్వకుండా చూడాలని కొందరు, మరికొందరు మంచినీరు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, రోడ్లు తదితర వంటి సమస్యలను ఎమ్మెల్యే దానం దృష్టికి తెచ్చారు. చిన్నసమస్యలను వెనువెంటనే పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లను ప్రోత్సహిస్తాం

**డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్**



ఆశా వర్కర్‌లకు గొడుగులను అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, జూన్ 7 ప్రభాతవార్త: సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఆశా వర్కర్‌లకు అన్ని సదుపాయాలను కల్పించి ప్రోత్సహించేందుకు ఏర్పాట్లు జరుపుతున్నామని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామలహేమ ఆధ్వర్యంలో డివిజన్‌కు చెందిన ఆశా వర్కర్‌లకు ఉచితంగా గొడుగులను పంపిణీ చేసే కార్యక్రమం బుదవారం సీతాఫల్‌మండిలోకి ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ కార్యాక్రమంలో పాల్గొన్న సందర్భంగా డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితిలో సైతం ఆశా వర్కర్‌లు విధులు నిర్వర్తిస్తున్నారని, వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు. కార్పొరేటర్ సామలహేమ, కందిశైలజ ఈ కార్యాక్రమంలో పాల్గొన్నారు.

## సలహా బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి

సైఫాబాద్, జూన్ 7 ప్రభాతవార్త: గత నెల 24వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల సలహా మండలిలో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి ఐ.రాణి కుముదినికి వినతిపత్రం సమర్పించారు. సలహా మండలిలో అన్ని కార్మిక సంఘాలకు అవకాశం కల్పించకపోవడం సమంసం కాదన్నారు. తక్షణమే కార్మిక శాఖ మంత్రి, కమిషనర్ జోక్యం చేసుకుని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

సైఫాబాద్, జూన్ 7 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న టైం స్కేల్, డెయిలీ వేజ్, ఎన్ఎంఆర్, కంటిన్‌జెంట్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని తక్షణమే క్రమబద్ధీకరించాలని తెలంగాణ యూనివర్సిటీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం యూనియన్ నాయకులు జె.వెంకటేష్, నెట్ రవి, వి.నారాయణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు. గత కొన్ని సంవత్సరాలుగా అతి తక్కువ వేతనంతో ఈ ఉద్యోగులు పనిచేస్తున్నారని, కనీస వేతనాలకు నోచుకోక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వీరిని క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు.

# కంటోన్మెంట్ చెరువుల సుందరీకరణకు నిధులు విడుదల చేయాలి

**తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్**



కంటోన్మెంట్‌కు రావాల్సిన నిధులపై అరవింద్ కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మినరల్ చైర్మన్ మన్నె క్రిషాంక్

కంటోన్మెంట్, జూన్ 7 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని పలు చెరువుల మరమ్మత్తులకు నిధులు విడుదల చేయాలని కంటోన్మెంట్ బోర్డుకు విజ్ఞప్తి చేసిన నిధులు లేవని చేతులు ఎత్తివేస్తున్నారని, వాటి పరిష్కారానికి చెరువుల సుందరీకరణ చేసేందుకు నిధులు విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్ బుధవారం మునిస్పల్ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అందుకు అరవింద్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అదే విధంగా 7వ వార్డులోని గాంధీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చెత్త డంపింగ్ యార్డును తొలగించేందుకు ఆర్మీ అధికారులపైఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యుడు ప్యారసాని శ్యామ్ కుమార్,7వ వార్డు బిఆర్‌ఎస్ అధ్యక్షుడు యశ్వంత్, నాయకులు సి.హెచ్.పాండు రంగ తదితరులు పాల్గొన్నారు.

## గోదాంలో రేకులు మీదపడి కార్మికుడు మృతి



ధర్నాచౌక్, జూన్ 7, ప్రభాతవార్త: స్క్రాప్ గోదాంలో రేకులు మీద పడటంతో కార్మికుడు మృతి చెందిన ఘటన ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. సీఐ జహంగీర్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన దీన్ దయాళ్ (30) బ్రతుకు తెరువుకోసం నగరానికి వచ్చి ముషీరాబాద్, భోలక్‌పూర్‌లోని బీఎం ట్రేడర్స్ ఐరన్ స్క్రాప్ గోదాంలో గత కొంత కాలంగా పనిచేస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం గోదాంలో ఒకదానిపై ఒకటి గుత్తగా పేర్చి ఉన్న రేకులను తీస్తున్నక్రమంలో పై నుండి రేకులు ఒక్కసారిగా దీన్‌దాయాళ్‌పై పడటంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. అతన్ని కాపాడేందుకు స్థానికులు ప్రయత్నించినప్పటికీ ప్రయత్నాలు ఫలించలేదు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పటల్‌కు తరలించారు. గోదాం యజమాని బషీర్‌పై కేసు నమోదు చేసి, విచారణ సాగిస్తున్నట్లు జహంగీర్‌యాదవ్ తెలిపారు.

## పెన్షన్స్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వినతి

**ప్రణాళికమండలి వైస్‌చైర్మన్ వినోద్‌కుమార్‌ను కలిసిన పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు కొక్కుల దేవేందర్**

చిక్కడపల్లి, జూన్ 7 ప్రభాతవార్త: తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు, పెన్షనర్లకు 010 పద్దు కింద జీతాలు, పెన్షన్స్ చెల్లించే అంశాన్ని పరిశీలించాలని తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు కొక్కుల దేవేందర్, ప్రధాన కార్యదర్శి సోమ శివయ్య తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక మండలి వైస్‌చైర్మన్, మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌ను తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. వెంటనే స్పందించిన వినోద్‌కుమార్ మాట్లాడు తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## రేషన్ డీలర్ల సమ్మెకు దిగివచ్చిన ప్రభుత్వం

సైఫాబాద్, జూన్ 7 ప్రభాతవార్త: రేషన్ డీలర్లు మొక్కవోని ధైర్యంతో ఒక్కటిగా సమ్మె నోటీసు ఇచ్చి ఐక్యంగా పాల్గొని ప్రజా పంపిణీ వ్యవస్థను దిగ్బంధం చేశారని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు చెప్పారు. దీంతో ప్రభుత్వం దిగివచ్చి రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ఎంతో ప్రయత్నం చేసిందని, కానీ రేషన్ డీలర్లు ఐక్యతతో సమ్మెచేసి ప్రభుత్వానికి సవాల్‌గా నిలిచారని చెప్పారు. పౌర సరఫరాల శాఖ మంత్రి, అధికారులు 40 సంవత్సరాలుగా రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించకుండా ఎలాంటి ఆందోళనలు చేయనీయకుండా మొండితనంతో పబ్బం గడుపుకున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రేషన్ డీలర్ల సమస్యలన్నింటిని ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే మరో సమ్మె ప్రారంభమవుతుందని హెచ్చరించారు.

## అధికారులు పనులు చేపట్టకపోతే పెద్దఎత్తున ఆందోళన



నిరసన ప్రదర్శన చేస్తున్న బిజెపి కార్యకర్తలు, చిత్రంలో మహాలక్ష్మిరామన్‌గౌడ్ తదితరులు

సైఫాబాద్, జూన్ 7 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్ డివిజన్‌లోని మినర్వాకేఫ్ వీధిలో మున్సిపల్, జల మండలి అధికారులు పనులు చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నందుకు నిరసనగా ఆనేక మంది బిజెపి కార్యకర్తలు బుధవారం ఆ వీధిలో నిరసన ప్రదర్శన ధర్నా చేపట్టారు. హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఈ ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వీధిలో పెండింగ్‌లో ఉన్న జలమండలి పనులు, రోడ్డుపనులు పూర్తి చేయాలని గత రెండు నెలలుగా సంబంధిత అధికారులకు పలు మార్లు విజ్ఞప్తి చేసినా, వినతి పత్రాలు సమర్పించినా పట్టించుకోలేదని ఆరోపించారు. అధికారులు పట్టించుకోకపోవడంతో వాహనదారులు, స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు పనులు చేపట్టకపోతే పెద్దఎత్తున జిహెచ్‌ఎంసి కార్యాలయం, జలమండలి కార్యాలయం ఎదుట ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేయడంతో పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో కార్పొరేటర్‌తోపాటు బిజెపి రాష్ట్ర నాయకుడు జి.రామన్‌గౌడ్, నగర నాయకుడు నర్సింగ్‌గౌడ్, మహేష్, జాకీ, కొండయ్య, సంపత్, ప్రవీణ్, సాయి, శారద, పద్మజ, రాజుగౌడ్, భాను తదితరులు ఉన్నారు.

# శాంతి భద్రతలను పరిరక్షిం చేందుకు పోలీసులతో పాటు ప్రతి పౌరుడికి బాధ్యత ఉంటుంది

యూసుఫ్‌గూడ, జూన్ 7, ప్రభాతవార్త : శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పోలీసులతో పాటు ప్రతి పౌరుడికి బాధ్యత ఉంటుందని బోరబండ ఇన్స్‌పెక్టర్ రవికుమార్ అన్నారు. ఇటీవల బోరబండలో నూతన పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించారు. బోరబండ ప్రాంతం గతంలో సంజీవరెడ్డినగర్, పోలీస్ స్టేషన్ పరిధి, జూబ్లిహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉండేది, ప్రస్తుతం బోరబండను 3సెక్టార్లుగా ఏర్పాటుచేయడం జరిగిందని, ప్రతి సెక్టార్‌లో ఒక ఎస్సై పెట్రోలింగ్ ఉంటుందని తెలిపారు. సెక్టార్ 1 ఎర్రగడ్డ ప్రాంతం.. ఎస్సై మనోజ్ కుమార్ (85220 60849)ను సంప్రదించాలని తెలిపారు. వీరి పరిదిలో ఎర్రగడ్డ గోకుల్ థియేటర్, శంకర్‌లాల్ నగర్ సౌత్‌శంకర్‌లాల్‌నగర్, నట్రాజ్‌నగర్, సుల్తాన్‌నగర్, డాన్‌బోస్కో స్కూల్, నందినగర్, బాలాజి స్వర్ణపురి కాలనీ, వికాస్‌పూర్ కాలనీ, సెక్టార్ 2 కళ్యాణ్ నగర్ ప్రాంతం.. ఎస్సై స్వప్న రెడ్డి (8712661070)ను సంప్రదించాలని మోతీనగర్, రాజీవ్ నగర్, కళ్యాణ్‌నగర్ వెంచర్ వన్1, వెంచర్2, వెంచర్3 ఏజి కాలనీ ఫాతిమానగర్, జంగయ్య బస్తీ, సారధి సొసైటీ సెక్టార్ 3 బోరబండ ప్రాంతం.. ఎస్సై మహేష్(7382345617)ను సంప్రదించాలని బోరబండ వినాయకనగర్, రాజ్‌నగర్, ఎన్ఆర్ఆర్‌పురం సైట్ 1,2,3,4,5, ఎస్ఆర్టీనగర్, స్వరాజ్‌నగర్, బంజారనగర్, పిలిదర్గా, సాయిబాబానగర్ ప్రభాత్‌నగర్, ఇందిరానగర్, సంజయ్యనగర్, భరత్‌నగర్, జ్యోతినగర్, పి అంజయ్యనగర్, హైటెక్ హోటల్, హనుమాన్ స్టోన్ కర్టర్స్, తదితర బస్తీలు, సెక్టార్ 4 ఎస్‌పిఆర్ హిల్స్ ప్రాంతం.. ఎస్సై తుల్జారాం(9866522119)ను సంప్రదించాలని జూబ్లిహిల్స్ పోలీస్ స్టేషన్ నుంచి వచ్చిన ప్రాంతాలు. పెద్దమ్మ నగర్,నాట్కో స్కూల్, రాజీవ్ గాంధీనగర్, ఆరోగ్యనగర్, ఎస్‌పిఆర్‌హిల్స్, జయంత్‌నగర్, ప్రశాంత్ నగర్, ఎస్సీ,ఎస్టీ, బీసీ కాలనీ, సునీల్‌నగర్, బ్రహ్మశంకర్‌నగర్, ఫేస్2, ఎన్ఎస్‌బి నగర్, వినాయకనగర్, సంజయ్‌నగర్, కేసీఆర్‌నగర్, నరపనగతినగర్, కర్మాక నగర్, శ్రీరామ్‌నగర్, హబీబ్ ఫాతిమానగర్ ప్రాంతాలు ఉంటాయన్నారు.అదేవిధంగా ఈపోలీస్‌స్టేషన్ పరిదిలో డిఎస్సై సర్దార్ జమాల్(8712661647)లను సంప్రదించాలని బోరబండ పోలీస్‌స్టేషన్ నెంబర్ 8712665189ను సంప్రదించాలని పేర్కొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్ దేశానికే గర్వకారణం

**రూ,754.54లక్షల ఖర్చుతో నియోజకవర్గంలోని 29 చెరువుల అభివృద్ధి**

**రూ,42కోట్లతో ఫాక్స్‌సాగర్, రూ,35కోట్లతో ఎస్టీపీల అభివృద్ధి**

**ఫాక్స్‌సాగర్, అంబీర్ చెరువులను మినిట్యాంక్‌బండ్‌లుగా తీర్చిదిద్దుతాం**

**సాగునీటి దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



దుండిగల్ చెరువు వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్, జూన్ 7 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా దుండిగల్ చెరువు వద్ద ఏర్పాటు చేసిన సాగునీటి దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కట్ట మైసమ్మ తల్లికి, గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడే ఏర్పాటు చేసిన సభాప్రాంగణంలో సాగునీటి విజయాలపై ఏర్పాటు చేసిన ప్రత్యేక ఏవీని రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన వీక్షించారు. నీటి ప్రవాహం, మా తెలంగాణ కోటి ఎకరాల మాగణం పుస్తకాలను ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చెరువుల అభివృద్ధిని ఏనాడు పట్టించుకున్న దాఖాలాలు లేవన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే మిషన్‌కాకతీయ పథకాన్ని ప్రవేశపెట్టి చెరువుల అభివృద్ధికి శ్రీకారం చుట్టిందన్నారు. చిన్న నీటి వనరులైన చెరువులను పునరుద్ధరిం చడం, పూడిక తీత పనులను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. చెరువులు గ్రామ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక వికాసానికి దోహదం చేస్తుందని, మిషన్‌కాకతీయ ఆ దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం మనకు గర్వకారణమని, తెలంగాణ లో అతి స్వల్ప కాలంలోనే అనేక అద్భుతాలను సృష్టిస్తున్న సిఎం కెసిఆర్ నాయకత్వాన్ని దేశం అంతా చూస్తోందని వెల్లడించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మొత్తం 91చెరువులు ఉంటే అందులో మిషన్‌కాకతీయ ఫేస్-1లో 14 చెరువులు రూ,430.19 లక్షలు, మిషన్‌కాకతీయ ఫేస్-2లో 10 చెరువులు రూ,216.86లక్షలు, మిషన్‌కాకతీయ ఫేస్-3లో 2 చెరువులు రూ,57.55లక్షలు, మిషన్ కాకతీయ ఫేస్-4లో 3చెరువులు రూ,52.94లక్షలు మొత్తం 29 చెరు వులు రూ,757.54లక్షల ఖర్చుతో మరమ్మత్తు పనులు గడిచిన తొమ్మిదేళ్ళ కాలంలో చేపట్టినట్లు పేర్కొన్నారు. అదే విధంగా ఫాక్స్‌సాగర్, అంబీర్ చెరువులను రూ,67.85కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. జిహెచ్‌ఎంసి నిధులు రూ,35.10 కోట్లతో చెరువుల నుండి మురుగు నీటి మళ్ళింపు, చెరువు కట్టల ఆధునీకరణ, తూముల మరమ్మత్తు పనులు, ఫెన్సింగ్, సుందరీకరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. మిషన్‌కాకతీయ పథకం ద్వారా చెరువుల నీటి నిలువ సామర్థ్యం పెరగడంతో పాటు గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగా యన్నారు. 2014కు ముందు సగటు భూగర్భజల మట్టము 17.60 మీటర్లు ఉండగా మిషన్‌కాకతీయ చేపట్టిన అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో 11.32 మీటర్లకు పెరిగిందన్నారు. బిఆర్ఎస్ హాయంతో సాగునీటి అభివృద్దిలో అద్భుతమైన విజయాలను సొంతం చేసుకున్నట్లు తెలిపారు. త్వరలోనే ఫాక్స్‌సాగర్, అంబీర్ చెరువులను మినిట్యాంక్‌బండ్ లుగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ బన్సీలాల్‌నాయక్, డిఈఈ సురేష్, ఏఈ సారా, మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణరావు, తహసీల్దార్ పద్మప్రియ, నాయబ్ తహసీల్దార్ సుధాకర్, జడ్పీమాజీవైస్‌చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటిమాజీ చైర్మన్ రవీందర్‌యాదవ్, కౌన్సిలర్లు జక్కుల క్రిష్ణయాదవ్, గోపాల్‌రెడ్డి, ఆనంద్, మాజీ సర్పంచ్ కావలిగణేష్, కార్పొరేటర్లు విజయలక్ష్మీ, బాలాజీనాయక్, ఫాక్స్‌వైస్‌చైర్మన్ నల్తూరి క్రిష్ణ, డైరెక్టర్ శ్రీనివాస్, సింగిల్‌విండో డైరెక్టర్ యాదయ్య, నాయకులు శ్రీనివాస్, మహేష్‌లతో పాటు పెద్దసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా నటకళాప్రపూర్ణ టి.ఎల్.కాంతారావు శతజయంతి



కాంతారావుకు ఘననివాళులర్పిస్తున్న జస్టిస్ నాగేష్, దేవసేన, రామసత్యనారాయణ తదితర అతిథులు

నాంపల్లి, జూన్ 7 ప్రభాతవార్త : తెలుగు చలనచిత్రసీమలో అన్నిరకాల పాత్రలను అవలీలగా పోషించి మెప్పిం చిన గొప్పనటుడు టి.ఎల్.కాంతారావు అని, కత్తియుద్ధం అంటే గుర్తుకు వచ్చేదీ ఆయనేనని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగేష్ భీమపాక అన్నారు. ఇలాంటి మహానుభావుల గురించి చరిత్ర మరచిపోకూడదని, జ్ఞాపకం పెట్టుకోవాలని, ఎంతోమంది స్ఫూర్తి, ఆదర్శంగా నిలిచారు కాంతారావు అన్నారు. నాట్యం నేర్చుకున్న కళాకారుల గురించి సిరివెన్నెల సీతారామశాస్త్రి అన్నట్లు శివపూజకు చిగురించిన సిరిసిరిమువ్వ.. అంటే ఆ కళాకారులు పుట్టింది, నృత్యకళ నేర్చుకున్నది శివపూజకోసమని, అదొక అద్భుతమైన కళని అభివర్ణిస్తూ నాట్యకళాకారులకు శుభాశీస్సులందజేశారు. సంస్థ అధ్యక్షురాలు కళాస్రవంతి డా. దేవసేన అధ్యక్షోపన్యాసంలో చలనచిత్రరంగానికి రెండు కళ్ల ఎఎన్ఆర్, ఎన్టీఆర్‌లు అయితే నుదుటి తిలకం టిఎల్ కాంతారావు అని విశ్వవిఖ్యాత కవిసార్వభౌములు డా. సి.నారాయణరెడ్డి అన్నమాటలను గుర్తుచేశారు. జానపద, సాంఘికం, పౌరాణికం ఇలా అన్నిరకాల సినిమాల్లో హీరోగా నటించిన ఘనత ఆయనదేనని, ఆయన శతజయంతి జరుపుకొనే అదృష్టం మా సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీకి రావడం ఆనందంగా ఉందన్నారు. శతచిత్ర నిర్మాత రామసత్యనారాయణ తెలుగు సినీచరిత్రలో అగ్రగణ్యనటుడు కాంతారావు అనేక పాత్రలను అవలీలగా పోషించి మెప్పించిన ఆయన నటనలో తనకుతానే సాటని, త్వరలో ఫిలింనగర్‌లో టి.ఎల్.కాంతారావు శతజయంతి ఉత్సవాన్ని పెద్దయెత్తున నిర్వహిస్తానని ప్రకటించారు.

## 10వ తేదీ జరిగే నేషనల్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**ముషీరాబాద్ ఎస్‌హెచ్ఓ జహంగీర్ యాదవ్**

ధర్నాచౌక్, జూన్ 7, ప్రభాతవార్త: ఈనెల 10వ తేదీన కోర్టులో నిర్వహిస్తున్న నేషనల్ లోక్ అదాలత్‌ను అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని ముషీరాబాద్ ఎస్‌హెచ్ఓ జహంగీర్ యాదవ్ సూచించారు. బుధవారం ఆయన ఒక ప్రకటన చేస్తూ ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏవరికైనా రాజీ చేసుకునేందుకు అనుకూలమైన కేసులు కలిగి ఉంటే ఈ లోక్ అదాలత్ ద్వారా చేసుకోవచ్చునని అన్నారు. రాజీ చేసుకునే ఇరు వర్గాలు జూన్ 10 లోగా ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదిస్తే, న్యాయవాదులతో పనిలేకుండా, ఎటువంటి ఖర్చులు లేకుండా వారిని కోర్టులో ప్రవేశపెట్టి ఆ కేసును పూర్తిగా మూసివేయించటం జరుగుతుందని తెలిపారు. యాక్సిడెంట్ కేసులు, చీటింగ్ కేసులు, కొట్టుకున్న కేసులు, భూతగాదాలు, వివాహానికి సంబంధించిన కేసులు, అక్రమ రవాణా, పేకాల, లాక్‌డౌన్ కేసులు, ట్రాఫిక్ కేసులు, గుట్కా, కుటుంబ కలహాలు తదితర కేసులు ఈ లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవచ్చునని తెలిపారు. దీనికోసం ఇరు వర్గాల వారు తమ ఆధార్ కార్డులను తీసుకుని ఈనెల 10 వ తేదీ లోగా ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు రావాలని సూచించారు.

## బీసీలను మోసం చేసేందుకే 764 జీవో

**టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**



టీడీపీ నేతల సమావేశంలో మాట్లాడుతున్న పి.సాయిబాబా

ధర్నాచౌక్, జూన్ 7, ప్రభాతవార్త: బీసీలను మరోసారి మోసం చేయటానికే జీవో 764 క్రింద దరఖాస్తు చేసుకున్న వారికి స్వయం ఉపాధి పథకం క్రింద లక్ష రూపాయలు మంజూరు చేస్తారని చెబుతున్నారని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆరోపించారు. బుధవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్ది కాలంగా గుర్తుకురాని బీసీలు ఎన్నికల సందర్భంగా కేసీఆర్‌కు ఇప్పుడు బీసీలు గుర్తుకు వచ్చారని మండిపడ్డారు. ఇంతకాలం బీసీలను విస్మరించిన కేసీఆర్, ఇప్పుడు బీసీలపై కపట ప్రేమ చూపుతున్నారని ధ్వజమెత్తారు. బీసీ ఓట్ల కోసమే కేసీఆర్ కొత్త నాటకానికి తెర తీస్తున్నారని, బీసీ సోదరులంతా గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి పి.బాలరాజ్‌గౌడ్, పెద్దోజు రవీంద్రాచారి, ప్రశాంత్ యాదవ్, సత్యనారాయణ, ఎల్.రవిగౌడ్, అనిల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడికి ఘనంగా నివాళులు



భాస్కర్‌రావు పటేల్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పార్టీ శ్రేణులు

మూసాపేట, జూన్ 7, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దివంగత తూము భాస్కర్‌రావు పటేల్ 4వ వర్థంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం మూసాపేటలో తూము వేణు ఆధ్వర్యంలో భాస్కర్‌రావు చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చున్ను పాషా, యల్లేష్ యాదవ్, రాజుయాదవ్, గణేష్‌యాదవ్, నర్సింహాయాదవ్, నయీమ్, తూము సచిన్, మూసాపేటలోని వివిధ పార్టీల నాయకులు విచ్చేసి నివాళులు అర్పించారు.

## ధృవీకరణ పత్రాల జారీలో తక్షణ చర్యలు చేపట్టాలి : రజక సంఘం



ధృవీకరణ పత్రాల జారీ కోసం మారేడ్‌పల్లి తహాశీల్ధార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

అడ్డగుట్ట, జూన్ 7 ప్రభాతవార్త: కుల వృత్తులపై అధారపడే బిసిసీ కులాలకు ప్రభుత్వం అందజేస్తున్న లక్ష రూపాయల అర్థిక ససహాయం కోససం లబ్ధి దారులకు కావాలి ్సన ధృవీకరణ పత్రాలను రెండు రోజుల్లో జారీ చేయాలని కోరుతూ తెలంగాణ రజక వృత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, రాష్ట్ర సోషల్ మీడియా కో-కన్వీనర్ రాపర్తి ప్రభాకర్‌లు బుధవారం మారేడ్‌పల్లి తహాశీల్ధార్ కె. మాధవిరెడ్డికి వినతిపత్రం అందజేశారు.

## యువతుల సమస్యలు తెలుసుకునేందుకు షీటాక్స్

బేగంపేట జూన్ 7,ప్రభాతవార్త : కంటోన్మెంట్ నియోజక వర్గం పరిధిలోని యువతులను నేరుగా కల్సుకుని వారి సమస్యలను తెల్సుకునేందుకు నూతనంగా షీ టాక్స్ అనే కార్యక్రమాన్ని రూ పొందించినట్లు తెలంగాణా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఛైర్మన్ మన్నె క్రిషాంక్ తెలియజేసారు. బుధవారం కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధి లోని ఇందిరమ్మ నగర్ రసూల్‌పురా వార్డు 2లో 45 మంది యువతుల తో షీటాక్స్ కార్యక్రమం ద్వారా మన్నె క్రిషాంక్ వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు ప్యారడైజ్ సిగ్నల్ నుంచి ఇందిరమ్మనగర్, రసూల్‌పురా వరకు నడచి రావాలంటే ఇబ్బందిగా ఉందన్నారు. వారి సమస్య విన్న క్రిషాంక్ ఈ సమస్యపై ఆర్టీసీ ఉన్నతాధి కారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని వారికి తెలియజేసారు. అలాగే ఆకతాయిల వేధింపుల ఎవరైనా ఎదుర్కొంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని, ప్రతి ఒక్కరూ పోలీస్ యాప్ ను ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుధ, సౌజన్య, అనిత, నందిని అంకిత, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 18న మలిదశ విద్యార్థి ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం : పిడమర్తి రవి



మాట్లాడుతున్న పిడమర్తి రవి, మిడతనపల్లి విజయ్

తార్నాక, జూన్ 7 ప్రభాతవార్త: విద్యార్థి ఉద్యమం ద్వార సాధించిన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు తగిన గుర్తింపు లేకుండా పోయిందని మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ డా.పిడమర్తి రవి పేర్కొన్నారు. బుధవారం ఒ.యూ ఆర్ట్స్ కాలేజ్ ముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిడమర్తి రవి మాట్లాడుతూ రాష్ట్రం వచ్చిన తరువాత సీఎం కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్న విద్యార్థి ఉద్యమకారుల గొంతుకను అనగదొక్కుతూ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 18న విద్యార్థి ఉద్యమకారులందరితో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు వెల్లడించారు. అనంతరం తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ మిడతన పల్లి విజయ్ మాట్లాడుతూ విద్యార్థి అమర వీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబం గడీలో బందీ అయ్యిందన్నారు. విద్యార్థి ఉద్యమకారులను కనీసం గుర్తించకుండా విస్మరించారని, ఉద్యమ ద్రోహులకు మంత్రి పదవులు ఇచ్చి విధ్యార్థి ఉద్యమకారులను ఉక్కుపాదంతో అణచివేస్తున్నారని ఆరోపించారు. సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో విద్యార్థి ఉద్యమకారులను సన్మానించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికైనా ఉద్యమకారులను సీఎం కేసీఆర్ గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు రాస వెంకట్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు ఉరిబెండి వెంకట్ యాదవ్, బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, గంటెపంగు నాగరాజు, దాత్రిక స్వప్న, ఈశ్వర్, దేవేందర్, మోహన్ నాయక్, ఎంప్రసాద్, నక్క మహేష్, గణేష్, నరేష్, కిరణ్, రేవంత్, బీఆర్ఎస్ నాయకులు స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలు అమలు చేయాలి




కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

సైఫాబాద్, జూన్ 7 ప్రభాతవార్త: నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) స్కీమ్‌లో అనేక సంవత్సరాలుగా పని చేస్తున్న సపోర్టింగ్‌స్టాఫ్‌కు కనీస వేతనాలు అమలు చేయకుండా దోపిడీకి గురిచేస్తున్నారని ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహా ఆరోపించారు. బుధవారం కోఠీలోని హెల్త్ కమిషనర్ కార్యాలయం ఎదుట ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.నర్సింహా మాట్లాడుతూ, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బస్తీ దవాఖానాలు ఏర్పాటుచేసి అందులో పనిచేస్తున్న సిబ్బందికి కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆరోపించారు. తక్షణమే కనీస వేతనాలు అమలు చేయాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమారాజేష్‌ఖన్నా, బొడ్డుపల్లి కిషన్, సుమన్, నర్సింహా, కవిత, పావని, అశోక్, శాంతమ్మ, అనిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## రాజబహుదూర్ వెంకటరామ్‌రెడ్డి మహిళా కళాశాల స్నాతకోత్సవం




రాజబహుదూర్ వెంకటరామ్‌రెడ్డి మహిళా కళాశాల స్నాతకోత్సవ వేడుకల గోడపత్రికను ఆవిష్కరించిన దృశ్యం

హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త: రాజబహుదూర్ వెంకట రామ్‌రెడ్డి మహిళా కళాశాల 12వ స్నాతకోత్సవ వేడుకలు నారాయణ గూడలోని కళాశాల ఆడిటోరియంలో 9న నిర్వహించబో తున్నట్లు కళాశాల సెక్రటరీ కమ్ కరస్పాండెంట్ ప్రొఫెసర్ జి.సుదర్శన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.అచ్యుతాదేవి వివరించారు. నారాయణగూడలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించి ప్రసంగించారు. 2018-19, 2019-2020 సంవత్సరానికిగాను విద్యార్థుల స్నాతకోత్సవం ఉంటుందని, ఈ సందర్భంగా 938 మంది విద్యార్థులకు పట్టాలను అందిస్తామని, అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉత్తమ విద్యార్థులకు బంగారు పథకాలు అందిస్తామని, వేడుకలకు ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ డి.రవీందర్ ముఖ్యఅతిథిగా, వర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ ఎం.రాములు పాల్గొంటారనాన్నరు. ఈ ఆవి ష్కరణ కార్యక్రమంలో కళాశాల ఎగ్జామిషన్ కంట్రోలర్ కె.స్వప్న, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ కవిత, డాక్టర్ సుచిత్ర, డాక్టర్ బిందు, డాక్టర్ జీలం చటర్జీ, పావని పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుని కలిసిన పాతబస్తీ టిడిపి నాయకులు



టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును కలిసిన టిడిపి కార్యదర్శి డాక్టర్.ఆవుల భరత్ ప్రకాష్

చార్మినార్, జూన్ 7 ప్రభాతవార్త : టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును పాతబస్తీ చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన టిటిడిపి కార్యదర్శి డాక్టర్ ఆవుల భరత్ ప్రకాష్‌తో పాటు పలువురు కలిశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండవ సారి జాతీయ టిడిపి అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా డాక్టర్ భరత్ ప్రకాష్, పాతబస్తీకి చెందిన టిటిడిపి నాయకులు కలిసి చంద్రబాబు నాయుడుకు పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌తో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎంసిఎ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు




కార్యక్రమంలో పాల్గొన్న ధర్మరాజు తదితరులు

హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త: వైఎంసిఏ 179వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు నారాయణగూడలోని వైఎంసిఏ గ్రౌండ్‌లో ఘనంగా జరుపుకున్నారు. వైఎంసిఏ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డా.జోనతన్ ధర్మరాజు అధ్యక్షతన ఈ వేడుకలు నిర్వహించారు. వైఎంసిఏ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ప్రీస్ట్‌లీ గైస్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా జోనతన్ ధర్మరాజు, ప్రీస్ట్‌లీ గైస్ మాట్లాడుతూ 1844లో సర్‌జార్జ్ విలియమ్స్ వైఎంసిఏను ప్రారంభించారని అప్పటి నుంచి నేటి వరకు శాఖోపశాఖలుగా విస్తరించి ప్రపంచవ్యాప్తంగా కులమతాలు, ప్రాంతాలకతీతంగా అన్ని రంగాల్లో సేవా కార్యక్రమాలను చేపడుతూ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తూ వైఎంసీఏకు తమ వంతు సహకారాలు అందిస్తున్న ప్రముఖులు సికింద్రాబాద్ బ్రాంచ్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మేరి రవీంద్రనాథ్, ప్రభుత్వ విప్ పర్సనల్ సెక్రటరీ బి.వెంకట కిషన్, మెసెస్ కొండేటి, జేఏ గ్లాడిసన్, ఎల్ ప్రవీన్‌కుమార్, సామ్యూల్ కిరణ్‌కుమార్ తదితరులు అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మిచెల్ కోలా, బీజే వినయస్వారూప్, ప్రీస్ట్ లీగైస్, ప్రొ.రాజేశ్వర్, సాలమన్, మల్లం రమేష్, పి.భవాని పాల్గొన్నారు.

## గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

**ఎమ్మెల్సీ ఎ నర్సిరెడ్డి**




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

ధర్నాచౌక్, జూన్ 7, ప్రభాతవార్త: గురుకులాలకు వెంటనే శాశ్వతమైన సొంత భవనాలు నిర్మించాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం దోమలగూడలోని టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్యకు నమూనాగా గురుకుల పాఠశాలలు ఉన్నాయని కితాబిచ్చారు. గురుకుల విద్యార్థులు సాధిస్తున్న విజయాల వెనుక ఉపాధ్యాయుల శ్రమ, అంకితభావం ఉన్నాయనే విషయం విస్మరించరాదని, వారి శ్రమను గుర్తించి, ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థుల మెస్ చార్జీలు 25 శాతం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినందున పాఠశాలలు ప్రారంభం నాటికే ఉత్తర్వులను జారీ చేయాలని కోరారు. టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ గురుకుల ఉపాధ్యాయులు బోధనతో పాటు కేర్ టేకర్, ఎస్కార్ట్, సూపర్‌వైజింగ్ వంటి అనేక డ్యూటీలు చేస్తూ విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుతున్నప్పటికీ వారి శ్రమకు తగిన వేతనం కానీ, శ్రమకు తగిన గుర్తింపు కానీ లభించటం లేదని అన్నారు. నిర్వహణలో ఏమాత్రం లోపం ఉన్నా పనిష్మెంట్ కఠినంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు శారీరక శ్రమతో పాటు తీవ్రమైన మానసిక వత్తిడికి లోనవుతున్నారని, వారిపై బోధనేతర పనుల భారం తగ్గించి, స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం కల్పించాలని కోరారు. అన్ని సొసైటీలలో ఏకరూప పరిపాలన అమలుచేయాలని డిమాండ్ చేశారు. గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం దశలవారీ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షులు కే.జంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో దశలవారీ కార్యాచరణ ప్రకటించారు. జూన్ 13 నుండి వివిధ దశలలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని, ఆగస్ట్ 5న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించాలని సదస్సు పిలుపునిచ్చింది.

## పాతబస్తీలో చౌకగా స్కూల్ బ్యాగులు అమ్మకాలు



చార్మినార్, జూన్ 7 ప్రభాతవార్త : పాతనగరంలో చౌకగా స్కూల్, కాలేజీలకు సంబంధించిన బ్యాగుల అమ్మకాలు జరుగుతున్నాయి. వేసవి సెలవులు అనంతరం మరి కొద్ది రోజులలో తిరిగి విద్యా సంస్థలు తెరవనున్నాయి. విద్యార్థులు తమకు కావలసిన బ్యాగులను ఖరీదు చేస్తుండటంతో షాపులు రద్దీగా ఉంటున్నాయి. చార్మినార్, బహదూర్‌పుర, యాకుత్‌పుర, లాల్‌దర్వాజ, ఛత్రినాక, చాంద్రాయణగుట్ట, అలియాబాద్‌తో పాటు పలు ప్రాంతాలకు చెందిన వేలాది మంది పాఠశాలల, కాలేజీల విద్యార్థులు పుస్తకాలతో పాటు బ్యాగులను కొనుగోలు చేస్తున్నారు. మహ్మద్ క్యాప్ మార్ట్, దివాన్‌దేవిడి, చార్మినార్‌తో పాటు పలు షాపులలో విద్యార్థులకు కావలసిన బ్యాగులు తక్కువ ధరలకు లభ్యమవుతున్నాయి. పాఠశాలల బాల బాలికలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాతబస్తీలోని షాపులలో బ్యాగులు ఖరీదు చేస్తుండటంతో భలే గిరాకీ ఏర్పడింది.

## వ్యక్తి దారుణ హత్య



హత్యకు గురైన వెంకటేష్

మూసాపేట, జూన్ 7, ప్రభాతవార్త : చిత్తారమ్మ బస్తీ డబుల్ బెడ్ రూమ్ వెనకాల గల నిర్మానుష్య ప్రదేశంలో ఒక వ్యక్తిని అతి దారుణంగా గుర్తు తెలియని దుండగులు బండతో తలపై కొట్టి హత్య చేసిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ ఎక్స్‌రోడ్‌లోని ప్రభాకర్ రెడ్డి కాంప్లెక్స్‌లో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా రక్తపుమడుగులో చనిపోయిన వ్యక్తి కైతలాపూర్‌కి చెందిన పాత నేరస్తుడు వెంకటేష్ (35) అని నిర్ధారించడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసుకుని హత్యకు గల కారణాలను దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థపై అవగాహన సదస్సు



దూద్‌బౌలిలో జరిగిన సదస్సులో పాల్గొన్న పలువురు ప్రముఖులు

చార్మినార్, జూన్ 7 ప్రభాతవార్త : పాతబస్తీ దూద్‌బౌలిలో బుధవారం అ శ్రిత, కైలాస్ సత్యర్థి, బచ్‌పన్ బచావోల సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కామాటిపుర పోలీస్ స్టేషన్ ఎస్ఐ లక్ష్మీ మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ సమాజానికి హానికరమైన వని, చట్ట ప్రకారం అందరూ శిక్షార్హులేనని తెలిపారు. సీనియర్ టిడిపి నాయకులు బి.శ్యాంసుందర్ మాట్లాడుతూ బాలికలను బాలురుతో సమానంగా తల్లిదండ్రులు చదివించాలని కోరారు. న్యాప్ ఫౌండేషన్ ఫౌండర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ బాలల బంగారు భవిష్యత్తు కోసం పిల్లలను బడికి పంపించి నవ సమాజాన్ని నిర్మిద్దామని తెలియజేశారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్ వి.పర్వతాలు మాట్లాడుతూ నగరంలోని 150 వార్డులలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూళన, బాల వివాహాల నిషేదం, బాలల అక్రమ రవాణ నిర్మూళన తదితర అంశాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తూ బాలల రక్షణ పుపరావాస కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శ్యామ్‌సుందర్, అంగన్‌వాడి సూపర్ వైజర్ ఎస్‌కె.సన్‌హిర, ప్రధానోపాధ్యాయులు ఆసియా సుల్తానా, అంగన్‌వాడి టీచర్ భానుమతి, చైల్డ్ లైన్‌కో ఆరి ్డనేటర్ రామస్వామి, అశ్రిత జట్టు ప్రణయ్, మాధవరెడ్డి, ప్రజ్వల, సువర్ణ, అనిత, నాగమణిలు పాల్గొన్నారు. కాగా కార్యక్రమానికి ముందు బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు.

## పార్టీ కోసం పనిచేసే కార్యకర్తల కష్టాల్లో అండగా ఉంటా

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ నేత నర్సారెడ్డి భూపతి రెడ్డి**



కనకయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నర్సారెడ్డి భూపతి రెడ్డి

పేట్‌బషీరాబాద్ జూన్ 7,ప్రభాతవార్త : పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ నేత నర్సారెడ్డి భూపతి రెడ్డి అన్నారు. జీడిమెట్ల డివిజన్ అయోధ్య నగర్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కనకయ్య ఇటీవల గుండె పోటుతో మరణించారన్న వార్త తెల్సుకున్న నర్సారెడ్డి భూపతి రెడ్డి బుధవారం ఆయన నివాసానికి వెళ్లి ముందుగా కనకయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఏబ్లాక్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్‌తో కల్సి భూపతి రెడ్డి కనకయ్య కుటుంబ సభ్యులకు రూ 25వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ కనకయ్య స్థానికులతో కార్యకర్తలతో నిత్యం మమేకమై ఉండేవాడని, ఒమంచి నాయకుడిని కాంగ్రెస్ పార్టీ కోల్పోవడం భాధగా ఉందన్నారు. కనకయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో పాటు తామంతా అండగా ఉంటామని భూపతి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాధాకృష్ణ, దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

## భవనంపై నుంచి దూకి మహిళ ఆత్మహత్య

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 7 ప్రభాతవార్త : మానసిక స్థితి సరిగ్గా లేని ఓ మహిళ భవనంపై నుంచి దూకి ఆత్మహ్మతకు పాల్పడిన సంఘటన బుధవారం సాయంత్రం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ ఖలీల్ పాషా కథనం ప్రకారం.. కాళీమందిరం ప్రాంతానికి చెందిన సుశీల (52) గృహిణి. కాగా సుశీలకు గత కొంత కాలం నుంచి మానసికి స్థితి సరిగ్గా లేదు. బుధవారం సాయంత్రం సుశీల భవనం మీద నుంచి కిందికి దూకింది. ఈ సంఘటనలో తీవ్ర గాయాల పాలైన సుశీలను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సుశీల కొద్ది సేపటి తర్వాత మృతి చెందింది. మృతి చెందిన సుశీలకు కొడుకు, కోడలు కలరు. ఈ కేసును రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
**EE-Div 16/EE/Divn.16/(SBZ)/GHMC**

నిట్ నం. 10/Cir-16/Engg-Div-16/SBZ/GHMC/2023 తేది: 05.06.2023

పనిపేరు: అంబర్‌పేట్ సర్కిల్-16, సికింద్రాబాద్ జోన్, GHMC లో సివిల్ పనులు. మొత్తం టెండర్ ధర: రూ. 256.95 లక్షలు. క్ర.సం.1 నుండి 9 ప్రారంభ తేది: 05.06.2023 ఉ.11.00గం. నుండి. బిడ్ దాఖలుకు ముగింపు తేది మరియు సమయం : 09.06.2023 మ.3.00గం. శ్రీ బి.వి.ఎస్. రాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, సర్కిల్-16 అంబర్‌పేట్, సికింద్రాబాద్ జోన్, GHMC. సెల్: 6309920591/6309919062. సంబంధిత అధికారి చిరునామా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, SBZ, GHMC ఆఫీస్, మహానగర పాలక సంస్థ. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.tender.telangana.gov.in పై చూడవచ్చును.

DIPR.No.2928-PP/CL/Advt/1/2023-24 తేది: 07.06.2023 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16-SBZ, GHMC.



**IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE CUM VI METROPOLITAN MAGISTRATE MEDCHAL-MALKAJGIRI DISTRICT-UPPAL AT: L.B.NAGAR**
**O.S.No.249 of 2023**

BETWEEN:
1. Manchala Navanitha W/o. Late Manchala Srinivas, aged about: 30 Years, Occ: Housewife.
2. Manchala Sharanya D/o. Late M. Srinivas Aged about: 14 Years, Occ: Student,
3. Manchala Bharath Kuamr S/o. Late M. Srinivas Aged about: 13 Years, Occ: Student
(Petitioner/Plaintiff No. 2 and 3 being Minors, rep by their Natural mother M. Navanitha i.e., Petitioner/Plaintiff No.1)
All are R/o. H.No. 4-12, Padamati salguda, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District.
..Plaintiffs

AND

1. Mandal Revenue Officer, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District, T.S.
2. All Concerned
....Defendants

To
All Concerned
...Derendant No 2

Please take notice that the above named Plaintiffs filed the above suit against the Defendants fo Declaration of Legal heirs of Deceased Late Manchala Srinivas for the purpose of legal status. The same is posted to 3.07.2023 for your appearance. If any of you have any objections, claim, you may appear before the above mentioned court on 3.07.2023 at 10:30 a.m. either in person or through an Advocate, otherwise the Hon'ble Court will proceed with the matter in your absence.

**//BY ORDER OF THE COURT//**
**L. SATYANARAYANA**
Advocate
H.No.3-143, Balaji Nagar,
Ghatkesar, R.R.District
**Ph No: 9848053162**



**BEFORE THE HON'BLE 1 ST ADDL FAMILY COURT JUDGE HYDERABAD DISTRICT COURTS : AT : HYDERABAD**
**F.C.O.P.No. 604 Of 2022**

Between:-
Mrs.kondetti victoria ......Petitioner
AND
Mrs.kondetti shankar
....Respondent

**NOTICE**

Mrs.kondetti shankar, S/o. Kondetti Ratanji Aged about 54 years, Occ: Private Employee, R/o. H.No.8-4-371/A/144, Prabhath Nagar, Borabanda,Hyderabad-500 018.

The above named Petitioner filed the above O.P against the Respondent for seeking to pass a decree of divorce. In which the Hon'ble Court has directed to serve the notice on the Respondent for the purpose of your appearance. Please take notice that the above O.P stands posted to **27-07-2023** for your appearance, thus you are required to appear before the above said Hon'ble Court either in person/s or through an advocate/s on **27-07-2023 at 10-30 A.M**, failing which, the matter will be decided Ex-parte.

**(BY ORDER OF THE COURT)**
**V.PRABHAKAR RAO**
**A.HEMALATHA**
Office at plot No.306,
ADVOCATES Lakdikapul,
Saifabad, Hyderabad.
**Ph: 9154440727.**



**PUBLIC NOTICE**

GENERAL PUBLIC is hereby informed that my client Sri Belli Lingaswamy, S/o.B.Anjaiah, aged about 27 years, R/o.Plot No.11, C.S.R. Colony, Hayathnagar, Ranga Reddy District, had lost the Original Sale Deed bearing Doct.No.3026 of 1980, Dated:18-3-1980, regd. in S.R.O. Hyderabad-East, pertaining to Plot No.12, admeasuring 300 Sq.Yards, in Sy. Nos. 96, 97 and 103, situated at Kuntloor Village, Abdullapurmet Mandal, Ranga Reddy District, bounded by NORTH: Plot No.11, SOUTH: Plot No.13, EAST: Road and WEST: Another Land, on 05-06-2023, while travelling on his bike from his house to SRO Hayathnagar to obtain E.C. and my client had also filed a complaint on 06-06-2023 before Commissioner Rachakonda regarding the misplacing of the said Sale Deed. So, on behalf of my client I request the General Public, to hand over the said original sale deed either to me or my client if anyone found it, and I also warn in general that if anybody misuses the said Original document, they will be prosecuted/punished under the law of land, and my client will not be held responsible for any transactions that are done by any miscreant and will not be binding on him.

**M/s.HEMANTH PRAVEEN KUMAR,**
Advocate & Associates,
D.No.4-7-340,
Raghavendra Nagar,
Hayathnagar, Hyderabad-501 505.
**Phone:93964 89059/90100 99380.**



**DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD-2, 3rd Floor, Triveni Complex, Hotel Palace Heights Building, Abids, AT HYDERABAD.**

**O.A. No. 282 OF 2023**
Summons under sub-section (4) of Section 19 of the Act, read with sub-ule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Union Bank Of India,
Vs
M/s Trident Industries and another

To
1) **M/s Trident Industries,** Rep its Proprietix Mrs Reddypally Vimala, w/o Venkata Siva Durga Rao, aged 36 years, Plot No.40, Anmagal, Hayathnagar, Ranga Reddy District- 501505.
2) **Mrs Reddypally Vimala,** w/o Venkata Siva Durga Rao, aged 36 years, # 5-5-33/14, Prashanth Nagar, Beside Naina Gardens, Balanagar, Kukatpally, Hyderabad- 500072.
...Defendants.

Whereas, **O.A. No.282 of 2023** is listed before Registrar, DRT-2 **On : 02-06-2023.**
Whereas the Honourable Tribunal is pleased to issue summons/ notice through paper publication on the said Application U/s 19(4) of the Act, the above O.A filed against you for recovery of debt of **Rs.89,71,358-98ps/-.**
In accordance with Sub-section (4) of the Section 19 of Recovery of Debts Due to the Banks and Financial Institutions Act, 1993, you the defendants are directed as under :
i.To show cause with in thirty days of the service of the summons to you, why relief prayed should not be granted;
ii.To disclose particulars of the assets other than properties and assets specified by the Applicant under serial number 3A of the Original Application.
iii.You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application pending hearing and disposal of the Application for attachment of the properties;
iv.You shall not be transferred by way of sale, lease or otherwise except in the ordinary course of his business any of the assets over which security interest created and / or other assets and properties specified or disclosed under serial no. 3A of the Original Application without prior approval of the Tribunal;
v.You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or Financial Institutions holding security interest over such assets.
You are also directed to file written statement with a copy thereof furnished to the Applicant and to appear before the Registrar, Debts Recovery Tribunal-I, On **24-07-2023 at 10-30 A.M**, failing which the Application shall be heard and decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this the **05th Day of May 2023.**

**Signature of the Officer Authorized to issue summons.**



**DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD-2, 3rd Floor, Triveni Complex, Hotel Palace Heights Building, Abids, AT HYDERABAD.**

**O.A. No. 280 OF 2023**
Summons under sub-section (4) of Section 19 of the Act, read with sub-ule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Union Bank Of India,
Vs
M/s Gote Consultants and others

To
1) **M/s Gote Consultants,** Rep its Managing Partner Mr Sunkara Ramu, s/o Pentaiah, Major, # 8-3-903/3/A/3/F-E7, Omega Apartments, Nagarjuna Nagar Colony, Hyderabad- 500073.
2) **Mr Sunkara Ramu,** s/o Pentaiah, Major, # 7-1-619/A/24/1/F301, Srinivasa Colony, Ameerpet, Hyderabad-500038.
3) **Ms Sunkara Jaya Meghana,** d/o Sunkara Ramu, Aged 26 years, # 7-1-619/A/24/1/F301, Srinivasa Colony, Ameerpet, Hyderabad-500038.
4) **Mr Manthena Satya Sri Radha Krishna,** s/o M.Surya Narayana Raju, Major,Partner, M/s Gote Consultants, # 5-7-1/206, Hari Hara Puram Colony, Near DPS School, Vanasthalipuram, Hyderabad-500070.
5) **Mrs Sunkara Anuradha,** w/o Sunkara Ramu, Aged 26 years, # 7-1-619/A/24/1/F301, Srinivasa Colony, Ameerpet, Hyderabad-500038. ...Defendant/s.

Whereas, **O.A. No.280 of 2023** is listed before Registrar, DRT-2 On : **02-06-2023.**
Whereas the Honourable Tribunal is pleased to issue summons/ notice through paper publication on the said Application U/s 19(4) of the Act, the above O.A filed against you for recovery of debt of **Rs.84,08,682-66ps/-.**
In accordance with Sub-section (4) of the Section 19 of Recovery of Debts Due to the Banks and Financial Institutions Act, 1993, you the defendants are directed as under :
i.To show cause with in thirty days of the service of the summons to you, why relief prayed should not be granted;
ii.To disclose particulars of the assets other than properties and assets specified by the Applicant under serial number 3A of the Original Application.
iii.You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application pending hearing and disposal of the Application for attachment of the properties;
iv.You shall not be transferred by way of sale, lease or otherwise except in the ordinary course of his business any of the assets over which security interest created and / or other assets and properties specified or disclosed under serial no. 3A of the Original Application without prior approval of the Tribunal;
v.You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or Financial Institutions holding security interest over such assets.
You are also directed to file written statement with a copy thereof furnished to the Applicant and to appear before the Registrar, Debts Recovery Tribunal-I, On **24-07-2023 at 10-30 A.M**, failing which the Application shall be heard and decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this the **05th Day of May 2023.**

**Signature of the Officer Authorized to issue summons.**

# బస్తీవాసులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకునే బాధ్యత నాదే : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


బస్తీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**వనస్థలిపురం, జూన్ 7 ప్రభాతవార్త:** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గుంటి జంగయ్య కాలనీలో కాలనీవాసుల కోరిక మేరకు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్‌రెడ్డి బస్తీలో పర్యటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా బస్తీవాసులు 58,59 జీ.ఓ.క్రింద దరఖాస్తు చేసుకున్నారు. అయితే 59 జీ.ఓ.క్రింద నమోదు చేసుకున్న వారికి అధిక రుసుము రావడం జరుగుతున్న నేపథ్యంలో బస్తివాసులు రెండు నెలల క్రితం ఎమ్మెల్యేను కలిసారు. అప్పట్లో బస్తివాసులందరిని కలెక్టర్ దగ్గరకు తీసుకెళ్లారు. అధిక రుసుము వచ్చిన వారికి తక్కువ రుసుము వచ్చేల ప్రతిపాదనలు చేయాలని కోరారు. దానికి అంగీకారం తెలిపి రుసుము తగ్గినవారు మాత్రమే డబ్బులు చెల్లించాలని తెలిపారు. అలాగే కొందరు 58 జీ.ఓ.క్రింద నమోదు చేసుకున్న వారికి 59 జీ.ఓ.లో రావడం జరిగిందని 59 జీ.ఓ.లో వద్దని అనుకుంటే మళ్ళీ దరఖాస్తు చేసుకుంటే 58 జీ.ఓ.లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే అత్యధిక రుసుము వచ్చిన వారు మమ్మల్ని సంప్రదిస్తే వారికి కూడా కొంతమేర తగ్గించడం జరుగుతుందని పేర్కొన్నారు. నేను ఉన్నంత వరకు మీ బస్తీలో ఒక ఇటుక కూడా కూలకుండా చూసుకునే బాధ్యత నాదే అని గుర్తు చేశారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు లేనిపోని రాద్ధాంతం చేస్తూ ఇండ్లు కూలగొడుతారంటూ బస్తివాసులను తప్పుదోవ పట్టిస్తున్నారని వారి మాటలు నమ్మవద్దని, నేను మీకు అండగా ఉంటానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ భారాస అధ్యక్షులు చింతల రవికుమార్‌గుప్తా, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, ఖైసర్, దశరథ్ బస్తి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సరూర్‌నగర్ స్టేడియంలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ : మురుకుంట్ల

**ఎల్.బి.నగర్, జూన్ 7 ప్రభాతవార్త :** సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో గురువారం ఉదయం 11లకు దశబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం మత్స్యశాఖ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం జరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర విద్యాశాఖమంత్రి సబితాఇంద్రారెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ దశబ్ది వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతనివ్వాలి : మేయర్ పారిజాత


రోడ్డు పనులను పరిశీలిస్తున్న మేయర్ పారిజాత, కార్పొరేటర్ సంతోష

**సరూర్‌నగర్, జూన్ 7 ప్రభాతవార్త:** రోడ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని బడంగ్‌పేట్ మునిస్పల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. కార్పొరేషన్‌లోని 23వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న సిసి రోడ్డు నిరామణపు పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణంలో నాణ్యత తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రోడ్లు చాలా కాలం పాటు బాగుండాలంటే నాణ్యతకు ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం : గట్ల రవీంద్ర

**ఎల్.బి.నగర్, జూన్ 7 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర కేజీ టు పీజీ స్టూడెంట్స్ పేరెంట్స్ అండ్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ గట్ల రవీంద్ర (హైటెక్ రాము) పేర్కొన్నారు. రాష్ట్రంలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థ దారుణంగా తయారైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ విద్యా వ్యవస్థకు కొమ్ము కాస్తుండడం వల్లే ప్రభుత్వ విద్య పేదలకు అందని ద్రాక్షగా మారిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో పేపర్ లీకేజీలు జరగడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వం చేస్తున్న తప్పిదాల వల్ల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తామని అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కేజీ టు పీజీ ఉచిత విద్యను అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆపరేషన్లు : డాక్టర్ విజయరంగ

**ఎల్.బి.నగర్, జూన్ 7 ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదదరాబాద్ కొత్తపేట శాఖ ఆధ్వర్యంలో నిరుపేదలకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తున్నామని లయన్స్ క్లబ్ హెల్త్ క్యాంపు ఛైర్మన్ డాక్టర్ బి.విజయరంగా తెలిపారు. కొత్తపేట లయన్స్ క్లబ్ ఆధ్వర యంలో ఇప్పటివరకు 50 కంటి ఆపరేషన్లు నిర్వహించామని తెలిపారు. కొత్తపేట లయన్స్ క్లబ్ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అవసరం ఉన్నవారికి, ఆపదలో ఉన్నవారిని అక్కున చేర్చుకుని వారి సమస్యలు పరిష్కరిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అనేక సమస్యలకు సంబంధించి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యపరుస్తూ శిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.

## ఘనంగా పల్టాన్‌లో హరిహర క్షేత్రం 64వ వార్షికోత్సవ వేడుకలు


పూజలు నిర్వహిస్తున్న అర్చకులు మంగళగిరి శ్రీనివాసాచార్యులు తదితరులు

**మలక్‌పేట్, జూన్ 7 ప్రభాతవార్త:** మలకపేట పల్టాన్‌లోని శ్రీ హరిహర క్షేత్రంలో 64వ వార్షికోత్స వవేడుకలు ఘనంగా జరిగాయి. వార్షికోత్స వాన్ని పురస్కరించుకుని దేవాలయంలో పలు ప్రత్యేక పూజలు నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదేవిధంగా వెంకటేశ్వరస్వామి, ఉమా మహేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్స వాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా ఆశీర్వచనము, మహా ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ఛైర్మన్ సూగూరు రమేష్, ఆలయ అర్చకులు మంగళగిరి శ్రీనివాసాచార్యులు, కాసుల చంద్రశేఖరశర్మ, ఇట మార్తాండరావు, సభ్యులు శెట్టి విజయ్‌కుమార్, సరాపు శ్రీహరి, వనం సత్యేందర్, రొడ్డ రమేష్, రేణుఅగర్వాల్, పారిజాతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కంటి సమస్యలు ఉన్న వారికి వరం ప్రభుత్వ కంటి వెలుగు కార్యక్రమం


కంటి అద్దాలను అందజేసిన విక్రంరెడ్డి: పక్కన మేయర్ దుర్గ తదితరులు

**సరూర్‌నగర్, జూన్ 7 ప్రభాతవార్త:** కంటి సమస్యలు ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న కంటి వెలుగు కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతున్నదని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డిలు స్పష్టం చేశారు. కార్పొరేషన్‌లోని 16వ డివిజన్ సాయికృపానగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో స్థానిక కార్పొరేటర్ ఎనుగుల అనిల్‌కుమార్‌యాదవ్‌ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్క కుటుంబంలో కూడా కంటి జబ్బులతో ప్రజలు బాధపడకుండా ఉండేందుకే సిఎం కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ఉచిత పరీక్షలు చేసిన చూపు సమస్యలు ఉన్నవారికి కంటి అద్దాలను పంపిణీ చేయిస్తున్నారని వారు వెల్లడించారు. ఈ నేపథ్యంలో కార్పొరేషన్ ప్రజలు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని మేయర్, డిప్యూటీ మేయర్‌లు కోరారు. ఈ కార్యరకమంలో కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌రావు, 7వ డివిజన్ కార్పొరేటర్ సిద్దాల లార్స్ బీరప్ప, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్‌గౌడ్, నాయకులు వంటేరు నర్సింహారెడ్డి, మామిడి సుదర్శన్‌రెడ్డి, వివిధ కాలనీల అధ్యక్షులు ఆకుల హరీష్, చంద్రునాయక్, శ్రీధర్‌రెడ్డి, రమణరాజు, కాశీనాథ్, కైలాసం, మధు, మహిపాల్‌రెడ్డి, సహదేవ్, సత్యపాల్, రూప్‌కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి: కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి


సిసి రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న జంగం శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** ఐఎస్‌సదన్ డివిజన్ శ్రీనివాస కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణపనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నాగరాజు, గిరిధర్‌రెడ్డి, నాగార్జున, నాగార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువతకు యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు


ఆన్‌లైన్ క్విజ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చెకోలేకార్

**మలక్‌పేట్, జూన్ 7 ప్రభాతవార్త:** సంచలనాత్మక హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొలిపే దిశగా రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్‌ను ఈ నెల 18వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6గంటలవరకు నిర్వహించనున్నట్లు మలక్‌పేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. మలక్‌పేట సలీంనగర్‌లోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆన్‌లైన్ కాంపిటీషన్ వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 నుండి 35 సంవత్సరాల వయస్సు ఉన్న యువత ఈ నెల 17వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ వెబ్ లింక్‌తో కూడిన ఎస్ఎంఎస్ పొందడానికి ఆసక్తి కలిగినవారు 7661899899 సెల్ నెంబర్‌ను మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. మొదటి బహుమతి ల్యాప్‌టాప్, 2వ బహుమతి స్మార్ట్ ఫోన్, 3వ బహుమతి ట్యాబ్‌లు, ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో మహిళా టాపర్లకు ఎలక్ట్రిక్ స్కూటర్లను ఇవ్వనున్నారని పేర్కొన్నారు. యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, సాయిరాం, శివ, యాదిలాల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం నిరంతరం ఉండాలి: మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, జూన్ 7 ప్రభాతవార్త:** కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పరీక్షలు చేయించుకోవాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సూచించారు. కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ 27వ డివిజన్ వార్డు కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్, కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డితో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజల కోసం నిరంతర కార్యక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేనతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి : బలాల


ఎస్‌బిఐకాలనీలోని పార్కులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట్, జూన్ 7 ప్రభాతవార్త:** మలక్‌పేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాల పేర్కొన్నారు. మూసారాంబాగ్ డివిజన్‌లోని ఎస్‌బిఐ కాలనీలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్‌బిఐ పార్కును అభివృద్ధి చేయాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ఆయన స్పందించి పార్కులో పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పార్కును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. అదే విధంగా వీరముష్టి సంఘం సంక్షేమ భవనానికి ఎమ్మెల్యే బలాల విచ్చేసారు. స్థానికంగా సిసి టివి, కెమెరాలను ఏర్పాటు చేయాలని సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు రాజేంద్రరెడ్డి, రవికాంత్, ఏడుకొండలు, మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి, నాయకులు బొక్క గోవర్ధన్‌రెడ్డి, దండెం రాజశేఖర్‌రెడ్డి, బొక్క మధుసూదన్‌రెడ్డి, చల్లూరి రఘునందన్‌రెడ్డి, ఇలియాస్, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మీర్‌పేట్ కార్పొరేషన్‌లో చెరువుల పండుగ హాజరుకానున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, జూన్ 7 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దశబ్ధి ఉత్సవాల్లో భాగంగా గురువారం మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో చెరువుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. స్థానిక కార్పొరేషన్ కమీషనర్ నాగేశ్వర్‌రావు, మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డిల ఆధ్వర్యంలో జిల్లెలగూడ సంద చెరువు, మీర్‌పేట్ మంత్రాల చెరువు వద్ద సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు చెరువుల పండుగ కార్యక్రమాలు జరుగుతాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, స్థానిక మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి హాజరై ప్రసంగిస్తారు. చెరువుల పండుగ సందర్భంగా చెరువుల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో చెరువుల పండుగను విజయవంతం చేయాలని మేయర్, డిప్యూటీ మేయర్‌లు కార్పొరేషన్ ప్రజలను కోరారు.

## డివిజన్ అభివృద్ధికి కృషి : కార్పొరేటర్ సునిత


డ్రేనేజి క్లీనింగ్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సునిత తదితరులు

**మల్కాజిగిరి, జూన్ 7 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని ఐఎన్‌నగర్‌లో బకెట్‌తో డ్రేనేజి క్లీనింగ్ పనులను కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్, ఏఈ దివ్యజ్యోతి కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించి డివిజన్‌ను అన్ని విధాలు గా అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. డివిజన్‌లో ఇప్పటివరకు కోట్లాది రూపా యలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. డివిజన్ ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల రాము యాదవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## రేంజర్లపై వేధింపులకు పాల్పడ్డ బిజెపి ఎంపీ చరణ్‌సింగ్‌ను అరెస్టు చేయాలి

**ఎల్.బి.నగర్, జూన్ 7 ప్రభాతవార్త :** సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలోని భవన నిర్మాణ కార్మిక సంఘం పెయింటర్స్ లేబర్ అడ్డా దగ్గర ప్ల కార్డ్స్‌తో నిర్వహణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సరూర్ నగర్ సర్కిల్ సిఐటియు కన్వీనర్ మల్లెపాక వీరయ్య, రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి జి. చైతన్య హాజరై మాట్లాడుతూ దేశానికి గోల్డ్ మెడల్స్ తీసుకొచ్చి భారత్ ప్రతిష్ట ప్రపంచానికి చాటిన మహిళ రేంజర్ల పైన లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఆలిఇండియా రేంజింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు, బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ చరణ్‌సింగ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నిరసన వ్యక్తం చేస్తున్న మహిళ క్రీడాకారులపై లాఠీచార్జి చేయడంతో పాటు అక్రమ కేసులు బదయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా రేంజర్లు తమ పోరాటాన్ని పట్టుదలతో కొనసాగించుతున్నారని, రేంజర్ల పోరాటానికి కార్మిక వర్గం అండగా నిలవాలన్నారు. ఎంపీని తక్షణమే అరెస్టు చేయాలని లేకుంటే కార్మికులను ఐక్యంచేసి పోరాటం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెయింటర్స్ నాయకులు డి.మల్లేష్, వెంకన్న, మల్లయ్య, కార్మికులు పాల్గొన్నారు.

## కొత్తపేట డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ పవన్‌కుమార్


స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, జూన్ 7 ప్రభాతవార్త :** డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. కొత్తపేటడివిజన్ శివమ్మనగర్ కాలనీలో బుధవారం కార్పొరేటర్ పర్యటించి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను గురించి కార్పొరేటర్‌కు వివరించారు. రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు అధ్వానంగా ఉన్నాయని కాలనీవాసులు కార్పొరేటర్ వివరించారు. అందుకు స్పందించిన కార్పొరేటర్ అధికారులతో మాట్లాడి త్వరలోనే ఆ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. దశాబ్దాలక్రితం వేసిన విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయని వెంటనే వాటిని మార్చాలని అధికారులకు తెలిపారు. నూతన సీసీ రోడ్లు దశల వారీగా ఎర్పాటు చేపిస్తమని అన్నారు. మంజూరైన రోడ్డు పనులు ప్రారంభించాలని ఏఈ మత్రునాయక్‌ను కోరారు. దేవాలయంలోని పాడైపోయిన నీళ్ల బోరును రిపేర్ చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోతీలాల్ నాయక్, రవి నాయక్, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## నాగోల్ ఆర్‌టిఏ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు


ఉత్సవాలలో పాల్గొన్న ఆర్టీవో సురేష్‌రెడ్డి తదితరులు

**ఎల్.బి.నగర్, జూన్ 7 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను నాగోల్ ఆర్టీఏ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఆర్టీఏ కార్యాలయంలో ఆర్టీవో సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వి.శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, ఎస్.శ్రీనివాస్, పి.రఘుకుమార్, అనిత కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై బురద జల్లడం మానుకోవాలి: బిఆర్ఎస్ నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న వరప్రసాద్‌రెడ్డి, తిలక్‌రావు

**సైదాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** తెలగాణా దశబ్ది ఉత్సవాలలో భాగంగా ఎంఈరెడ్డి గార్డెన్స్‌లో విద్యుత్ శాఖ వారు ఏర్పాటు చేసిన అధికారిక సమావేశానికి రాజకీయ రంగు రుద్ది సమావేశాన్ని రసాభాస చేసింది ఎవరో సమాధానం చెప్పాలని లింగోజిగూడ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు పగిడిమర్రి తిలక్‌రావులు ప్రశ్నించారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యేతోపాటు పార్టీలకతీతంగా అందరు కార్పొరేటర్లను సమావేశానికి ఆహ్వానించడం జరిగిందన్నారు. ప్రశాంతంగా జరుగుతున్న సమావేశంలో కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి కావాలనే రాజకీయం చేశారని, ఇది బిఆర్ఎస్ సభ అని ఎద్దేవా చేశాలా మాట్లాడి అక్కడున్న వారిని ముందుగా రెచ్చగొట్టింది రాజశేఖర్‌రెడ్డి అని వారు విమర్శించారు. బిఆర్ఎస్ సభ అని మాట్లాడిన రాజశేఖర్‌రెడ్డి, మరి ఆ సభలో ఎందుకు వేదిక మీద కూర్చున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే చేతుల్లోనుంచి మైకును లాక్కోవడానికి ప్రయత్నించి, బలప్రదర్శన చేస్తూ ధూషణలకు దిగడం తమను ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. కాంగ్రెస్‌పార్టీ వారు రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్నప్పటికీ ఎమ్మెల్యే తమ కార్యకర్తలను వారిస్తూ ఓపికగా ఉన్నారని వారు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వీడియో ఫుటేజీలన్ని తమ వద్ద ఉన్నాయని కావాలంటే కాంగ్రెస్ వారికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో 22 సంవత్సరాల పాటు ఉన్నానని చెప్పుకుంటున్న రాజశేఖర్‌రెడ్డికి మరి అప్పుడు కనిపించని కబ్జాలు ఇప్పుడు ఎలా కనిపిస్తున్నాయన్నారు. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ఎమ్మెల్యేపై దురుద్దేశ్య పూర్వకంగానే బురదజల్లే కార్యక్రమాన్ని చేపట్టి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారని విమర్శించారు. లింగోజిగూడలోని సమస్యల పరిష్కారాన్ని గాలికి వదిలేసి, కేవలం ఎమ్మెల్యేపై బురద జల్లుతూ, ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం మానుకోవాలని వారు హితవు పలికారు. లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ రమేష్‌గౌడ్ చనిపోయిన తర్వాత మానవతా దృక్పథంతో బిఆర్ఎస్ పోటీలో నిలవక పోవడం వల్లే రాజశేఖర్ రెడ్డి గెలవడం జరిగిందన్నారు. ఇక్కడ పోటీచేసే విషయంలో కూడా కాంగ్రెస్ నాయకులు మాట తప్పారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో నర్రె శ్రీనివాస్, భాస్కర్ గంగపుత్ర, రాకేష్ ఠాకూర్, ప్రకాష్, వెంకట్‌రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనుల పరిశీలన : కార్పొరేటర్ మీనా


కాలనీలో రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఉపేందర్‌రెడ్డి..

**నేరెడ్‌మెట్, జూన్ 7 ప్రభాతవార్త:** డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తానని నేరెడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని బాలాజీ కాలనీలో ఏర్పాటు చేసిన రోడ్డు పనులను అమె బుధవారం కాలనీ వాసులు, టిఆర్ఎస్ నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీ వాసులు ఎదుర్కుంటున్న సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. డివిజన్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేకచర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, ఏఇ సృజన, నాయకులు చెన్నారెడ్డి, శివ, కాలనీ అధ్యక్షులు జయరామ్, మహేష్, రాజు శ్యామ్, రాజేష్, నవీన్, అవినాష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి : దేవిరెడ్డి


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న బాలాజీనగర్ కాలనీవాసులు చిత్రంలో అరవింద్‌రెడ్డి

**వనస్థలిపురం, జూన్ 7 ప్రభాతవార్త:** బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బాలాజీనగర్ కాలనీవాసులు డివిజన్ బిఆర్ఎస్‌అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కలిసి కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై ఆయనకు వివరించారు. అదేవిధంగా కాలనీ ఎంట్రన్స్‌లో సౌత్ ఈస్ట్ బేకరీ దగ్గర రెండు వైపుల బైకులు పార్క్ చేయడంతో కాలనీవాసులు కాలనీలోకి రావాలంటే తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారని ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన ట్రాఫిక్ డిసిపితో ఫోన్లో మాట్లాడి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపవలసిందిగా ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కాలనీలలో ఎటువంటి సమస్యలున్నా తనకు తెలియజేయాలని వాటి పరిష్కారానికి వెంటనే కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీఅధ్యక్షులు బుడ్డా లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ముదుపు సందీప్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, యాదయ్యగౌడ్, అశోక్, సత్యనారాయణ, క్రిష్ణా, సుధాకర్, సుదర్శన్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.